TELANGANA SHASANA SABHA

TELTEL/2016/68867

తెలంగాణ

# శాసనసభ

ఎడిటర్ పి. రాజేష్

తెలుగు దినపత్రిక

Published from Hyderabad, Rangareddy, Nalgonda, Mahabubnagar, Khammam | సంపుటి : 2 | సంచిక : 72 | పేజీలు : 8 | సోమవారం 12 ఆగస్టు 2024 | వెల : 4/-




# బీజేపీ నేతలకు ఏమైంది?

తెలంగాణలో బీజేపీ ట్రాక్ రికార్డ్.. రోజురోజుకు పడిపోతున్న బీఆర్ఎస్ గ్రాఫ్ బీజేపీకి ఓ అవకాశం..

ప్రస్తుతం బీజేపీలోనే కల్లోల పరిస్థితులు ఉన్నాయి

ఎంతలా అంటే ఉన్న ఎనిమిది ఎమ్మెల్యేలు కూడా పార్టీ మీటింగ్‌కు హాజరుకాలేనంత.. ఇంతకీ బీజేపీలో ఏం జరుగుతుం

భవిష్యత్ ఎన్నికలు, పార్టీ విస్తరణ.. ఈ అజెండాతో బీజేపీ ఓ మీటింగ్‌కు పిలుపు




## ఆరు నెలల్లో సగంమంది జైలుకే...

- బీజేపీ, జేడీఎస్ నాయకులపై మంత్రి ప్రియాంక ఖర్గే
- మధ్యంతర నివేదికలపై పరిశీలన జరుపుతున్నాం
- కొన్ని రాష్ట్రాల గవర్నర్లు హోదాకు తగినట్టు వ్యవహరించడం లేదు
- కోర్టులు మందలించే పరిస్థితి ఏర్పడింది

# దసరా నాటికి కొత్త టీచర్లు



- రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించిన డిఎస్‌సి పరీక్షలు
- సెప్టెంబర్ చివరి నాటికి డిఎస్‌సి ద్వారా ఉపాధ్యాయుల నియామక ప్రక్రియ పూర్తయ్యే అవకాశం
- రాష్ట్రంలో తొలిసారి కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సిబిటి) విధానంలో డిఎస్‌సి పరీక్ష



## రాత్రికి, పగలుకు మధ్య.. నాసా షేర్‌చేసిన 'టెర్మినేటర్' చిత్రాలివి

- సూర్యకాంతి ప్రసరిస్తూ.. చీకట్లు వెనక్కిపోతున్న దృశ్యం

రోజూ రెండు సార్లు జరిగే ప్రక్రియ

అంతరిక్షానికి, భూమికి మధ్య కాంతులతో అద్భుత చిత్రాలు



## బీజేపీకి ఆంధ్రా తీపి అయితే... తెలంగాణ చేదు అయిందా?

- తెలంగాణకు కాంగ్రెస్, బీజేపీలు తీరని అన్యాయం చేశాయని విమర్శ
- ఆరు గ్యారెంటీల పేరుతో అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్న మాజీ మంత్రి
- రెండు పిల్లర్లు కూలితే కాళేశ్వరమే కూలినట్లు ప్రచారం చేశారని మండిపాటు


హైదరాబాద్

బీజేపీకి ఆంధ్రా తీపి అయితే.. తెలంగాణ చేదు అయిందా? అని ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు కాంగ్రెస్, బీజేపీలు తీరని అన్యాయం చేశాయని విమర్శించారు. సిద్దిపేటలో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్, బీజేపీ తెలంగాణను దారుణంగా మోసం - మిగతా3లో

## సెప్టెంబర్ 21, 25, 30 తేదీల్లో పంచాయితీ ఎన్నికలు?

తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే పంచాయతీ పాలకవర్గాల కాలపరిమితి ముగిసి ఆరు నెలలు దాటడంతో ఇక ఆలస్యం చేయకూడదని భావిస్తోంది. ఇప్పటి వరకు అందుతున్న సమాచారాన్ని బట్టి పంచాయతీ ఎన్నికలను రాష్ట్రంలో మూడు దశల్లో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇందుకు దాదాపుగా సెప్టెంబర్ 21, 25, 30 తేదీల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది.

అధికారులు ఎన్నికలు నిర్వహించే తేదీలు, ఓటర్ల జాబితా ప్రస్తుత పరిస్థితి తదితర అంశాలను పరిశీలిస్తున్నారు



# ఇంటర్ సెకండియర్‌లో ఇంగ్లిష్ ప్రాక్టికల్స్

**ఈ ఏడాది నుంచి అమలు**

హైదరాబాద్, ఆగస్టు 11 (నమస్తే తెలంగాణ): ఇంటర్ దశలోనే విద్యార్థులు ఇంగ్లిష్ భాషా నైపుణ్యాలు అర్జించేలా తర్ఫీదునిచ్చేందుకు, ఇంగ్లిష్‌పై విద్యార్థుల్లోని భయాన్ని తొలగించేందుకు ఇంటర్‌బోర్డు ప్రత్యేక చర్యలు చేపట్టింది. సెకండియర్ ఇంగ్లిష్‌లోనూ ప్రాక్టికల్స్‌ను అమలుచేస్తుంది. నిరుడు ఫస్టియర్‌లో ప్రాక్టికల్స్‌ను విజయవంతంగా అమలుచేయగా, ఈ ఏడాది సెకండియర్ విద్యార్థులకు విస్తరించారు. ఇంటర్నేషనల్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ టెస్టింగ్ సిస్టం(ఐఈఎల్‌టీఎస్) ఎగ్జామ్ తరహాలో ప్రాక్టికల్స్‌ను నిర్వహించనున్నారు. తాజా విధానంతో ఆర్ట్స్, సైన్స్, ఒకేషనల్ కోర్సులన్న తేడాలేకుండా అందరికీ ప్రాక్టికల్స్ తప్పనిసరి అయ్యాయి. ఇంగ్లిష్ సబ్జెక్టుకు 80 మార్కులు థియరీ, 20మార్కులు ప్రాక్టికల్స్‌కు కేటాయిస్తారు. థియరీ ప్రశ్నపత్రాన్ని 80 మార్కులకు కుదించడంతో ప్రశ్నపత్రం స్వరూపం మారింది. మాదిరి ప్రశ్నపత్రాన్ని ఇంటర్‌బోర్డు వెబ్‌సైట్‌లో పొందుపరిచారు.



**సంక్షేమ హాస్టళ్ల మెస్‌చార్జీలు పెంచాలి**

**బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు రామకృష్ణ**

సంక్షేమ హాస్టళ్లలో మెస్ చార్జీలను పెం చాలని, బిల్లులను గ్రీన్ చానల్ పద్ధతిలో చె ల్లించాలని బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థులతో కలిసి ఆదివా రం హైదరాబాద్ బర్కత్‌పురా నుంచి వైఎంసీ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆరేండ్ల క్రితం ధరల ప్రకారమే మెస్ చార్జీలను చెల్లిస్తున్నార ని, ధరలు పెరగడంతో కాంట్రాక్టర్లు నాసిరకం ఆహారం పెడుతున్నారని ధ్వజమెత్తారు. మె నూ పాటించడం లేదని చెప్పారు. ఫీజు రీయి ంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. ర్యాలీలో నాయకులు అర్జున్, ప్రవీణ్, రుద్ర, అభి, చరణ్ పాల్గొన్నారు.

# ఏడు రాష్ట్రాల్లో కొత్త రైల్వే లైన్

**న్యూఢిల్లీ :** తెలుగు రాష్ట్రాలకు కేంద్రం మరో గుడ్ న్యూస్ చెప్పింది. కొత్తగా రైల్వే లైన్ల నిర్మాణానికి ఓకే చెప్పింది మొత్తం పాతిక వేల కోట్ల అంచనాలతో ఏపీ, తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్ర, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, బిహార్‌లో కొత్త రైల్వే లైన్‌లు నిర్మించనున్నారు. కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రైల్వే లాన్‌లలో ఒడిశాలోని మల్కన్‌గిరి నుంచి భద్రాచలం మీదుగా పాండురంగాపురం వరకు ఒక కొత్త రైల్వే లైన్ నిర్మించనున్నారు. దీని వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు భావిస్తున్నారు. ఈశాన్య, తూర్పు రాష్ట్రాలతో కనెక్టవిటీ పెరుగుతుందని అంటున్నారు. అంతే కాకుండా ఒడిశా నుంచి బొగ్గు, ఇనుప ఖనిజ సరఫరా కూడా చాలా సులభతరమవుతుందని అంచనా వేస్తున్నారు. మొత్త 4,109 కోట్లతో రెండు వేల కిలోమీటర్లకుపైగా ఈ కొత్త లైన్‌ను నిర్మించనున్నారు. దీంతోపాటు కేంద్రం మరో ఏడు ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఆమోదించింది. రూ.24,657 కోట్ల ఖర్చుతో ఏడు రాష్ట్రాల అనుసంధానం మరింత ఈజీ అవుతుంది. 900 కిలోమీటర్లు, 54 స్టేషన్లు,14 జిల్లాలను టచ్ చేస్తూ ఈ లైన్‌లు ఏర్పాటు చేస్తారు. వీటిని ఐదేళ్లలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చూస్తున్నారు. గిరిజన ప్రాంతాలను ఇతర ప్రాంతాలతో అనుసంధానించేలా ఈ లైన్‌లు ప్లాన్ చేశామని రైల్వే మంత్రి వైష్ణవ్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఉప కులాల వర్గీకరణపై కూడా కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగం సూచినట్టుగానే ఈ తీర్పును అమలు పరిచేలా చూడాలని భావిస్తోంది. ఎస్సీ, ఎస్టీల్లో వర్గీకరణలో క్రీమిలేయర్‌ను అమలు చేయకూడదని నిర్ణయించినట్టు తెలుస్తోంది. కొందు బీజేపీ ఎంపీలు ఈ వర్గీకరణపై ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు నేతలు చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద గ్రామాల్లో రెండు కోట్ల ఇళ్లు, పట్టణాల్లో కోటి ఇళ్లు నిర్మాణానికి ఓకే చెప్పింది. గ్రామాల్లో ఇళ్ల నిర్మాణానిటి మూడు లక్షలు, పట్టణాల్లో మూడు లక్షలు ఇవ్వనుంది. హార్టీ కల్చర్ ను ప్రోత్సహించేందుకు క్లీన్ ప్లాంట్ ప్రోగ్రామ్ ను తీసుకొస్తోంది. దీని కోసం 1766 కోట్లు ఖర్చుపెట్టనుంది.



# ఎక్సైజ్ పాలసీ అధ్యయనం కోసం బృందం

**గుంటూరు :** నూతన మద్యం పాలసీని తీసుకురావాలని చంద్రబాబు ప్రభుత్వం భావిస్తోంది. 2014 ? 2024 మధ్య ఎక్సైజ్ పాలసీల మధ్య తేడా, ఎలా ముందుకు వెళ్ళాలన్న దానిపై రాష్ట్ర కేబినెట్‌లో సుదీర్ఘ చర్చ జరిగింది. 2014-19తో పోలిస్తే ప్రస్తుత పాలసీ ఫ్రేమ్‌వర్క్ లోపభూయిష్టంగా లేకుండా, పారదర్శకంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. పర్యవేక్షణలో అంతరాలు, విఫలమైన ఎక్సైజ్ శాఖ పునర్నిర్మాణం, నేరాలు, ఆదాయ నష్టాల పెరుగుదలకు దారి తీశాయని భావిస్తోంది. ఈ నేపథ్యంలో వివిధ రాష్ట్రాల మద్యం పాలసీల అధ్యయనానికి కమిటీని కూడా ఏర్పాటు చేసింది.ఈ నేపథ్యంలోనే రానున్న నెలన్నర రోజుల్లో ఎక్సైజ్ శాఖను మెరుగైన పర్యవేక్షణ, నియంత్రణకై ఏకీక?త పరిపాలన విధానం క్రిందకు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఎక్సైజ్ శాఖను పునర్నిర్మించేందుకు అవకాశాలను పరిశీలించాలని అధికారులను కోరింది. ప్రస్తుతం ఉన్న ఎస్ఈబీని రద్దు చేసి, ఎక్సైజ్ లో కలిపే ప్రతిపాదన ఉన్నట్లు తెలుస్తోంది.మద్యం రిటైల్ అమ్మకాలు, ప్రొక్యూర్‌మెంట్, క్వాలిటీ కంట్రోల్, ధరల నిర్ధారణ విధానాలకు సంబంధించి ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేసేందుకు రాష్ట్రానికి చెందిన అధికారుల బృందం ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో పర్యటిస్తున్నాయి. మంత్రివర్గం తుది ఆమోదానికి ముందు ఎక్సైజ్ శాఖ ప్రతిపాదనను అధ్యయనం చేయడానికి కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుచేయాలని నిర్ణయించింది.సెప్టెంబర్ 5, 2024 నాటికి ఆమోదం ప్రక్రియను పూర్తి చేసి, 1 అక్టోబర్, 2024 నుండి కొత్త మద్యం విధానం అమలు చేయాలన్నది ఏపీ సర్కార్ లక్ష్యంగా ఉంది. కొత్తగా అమల్లోకి రానున్న నూతన మద్యం విధానంలో రాష్ట్రంలోకి అక్రమ మద్యం రవాణా, గంజాయి, నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేట్టు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అంతేకాక అల్పాదాయ వర్గాల వారికి అందుబాటు ధరలకు నాణ్యమైన మద్యాన్ని అందుబాటులో ఉంచేందుకు అవకాశం కలుగుతుందని కేబినెట్ అంశాలను వివరించిన మంత్రి పార్థసారథి తెలిపారు.రానున్న 60-65 రోజుల్లో మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా పారదర్శకంగా మద్యం సేకరణ విధానాన్ని ఆటోమేటెడ్ సిస్టం క్రింద అందుబాటులోకి తీసుకురానున్నామని అంతేకాక, ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా), బీఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) మార్గదర్శకాలకు అనుగుణంగా కాంప్రహెన్సివ్ క్వాలిటీ కంట్రోల్ విధానాన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు మంత్రి పర్థసారథి వివరించారు. అక్రమ మద్యం నియంత్రణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.ఇతర రాష్ట్రాల్లో నిర్వహిస్తున్న డీ-అడిక్షన్, రిహాబీటేషన్ విధానాన్ని అధికారుల బృందం అధ్యయనం చేయనుంది. రాష్ట్రంలో కూడా సమర్థవంతంగా ఆ కేంద్రాలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టనుంది. దేశవ్యాప్తంగా అమలవుతోన్న ఉత్తమ విధానాలను తెలుసుకోవడానికి ఈ అధ్యయన బృందాలు పర్యటిస్తున్నాయి.2019-24లో గత ప్రభుత్వం ఎక్సైజ్ విధానాన్ని అస్తవ్యస్తం చేయడంతో చాలా దుష్పరిణామాలు చోటుచేసుకున్నాయని మంత్రి పార్థసారథి తెలిపారు. ముఖ్యంగా ఐఎంఎఫ్ఎల్ మద్యం అమ్మకాలు 232 లక్షల కేసులకు, బీరు అమ్మకాలు 436 లక్షల కేసులకు పడిపోవడంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.18,860 కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. ఆ సమయంలో సరిహద్దు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకలు మద్యం అమ్మకాల్లో అన్నివిధాలుగా లబ్ధి పొందాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాక, గత ప్రభుత్వం మద్యం అమ్మకాల సప్లై చైన్ ఉత్పత్తి నుంచి రిటైల్ అమ్మకాల వరకు గుత్తాధిపత్యం చెలాయించిందని, వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు, జాతీయ స్థాయి ప్రముఖ బ్రాండ్ల మద్యాన్ని మార్కెట్ లో అందుబాటులో లేకుండా చేసిందని, నాణ్యత లేని మద్యం అమ్మకాలతో లక్షలాది మంది ప్రజల ఆరోగ్యంపై ప్రతికూలం ప్రభావం చూపించిందని మంత్రి పార్థసారథి తెలిపారు.ఇప్పటికీ చాలా చోట్ల మద్యం దుకాణాల్లో డిజిటల్ లావాదేవీలు తక్కువగా జరుగుతున్నాయి. తక్కువ ధరకు లభించే మద్యం మాయమైంది. డిజిటల్ లావాదేవీలు తప్పనిసరి అన్నది ముఖ్యమంత్రి అభిప్రాయం. దీంతో వీటన్నింటి భాగస్వామ్యంతో కొత్త పాలసీ రాబోతోందని రాష్ట్ర కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి వివరించారు.



## ఎవరూ కాల్స్, మెసేజెస్ చేయొద్దు

**ముంబై :** కేంద్ర మాజీ మంత్రి, ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్ కూతురు, ఎంపీ సుప్రియా సూలే ఫోన్ హ్యాక్ అయ్యింది. ఆమె వాట్సాప్‌ను కూడా కేటుగాళ్లు హ్యాక్ చేశారు. ఇదే విషయాన్ని సుప్రియా సూలే ఎక్స్‌వేదికగా ప్రకటించారు. తన ఫోన్, వాట్సాప్ హ్యాక్ అయ్యాయని.. తనకు ఎవరూ కాల్ చేయొద్దని ఎక్స్ వేదికగా తెలిపారు. తనకు కాల్స్ గానీ.. మెసేజ్‌లు గానీ పంపవద్దని కోరారు. ఈ అంశంపై పోలీసులకు ఫిర్యాదు చేశానని సుప్రియా సూలే పేర్కొన్నారు. ఎక్స్ వేదికగా పోస్ట్ చేసిన సుప్రియ.. 'నా ఫోన్, వాట్సాప్ హ్యాక్ అయ్యాయి. దయచేసి నాకు కాల్, మెసేజ్ చేయొద్దు. ఈ అంశంపై పోలీసులకు ఫిర్యాదు చేశాను. దీనిని అందరూ గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.' అని పేర్కొన్నారు. కాగా, ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో సుప్రియా సూలే బారామతి నియోజకవర్గం నుంచి 1.55 లక్షల ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. మహారాష్ట్రంలో అత్యంత హైప్రొఫైల్ పోటీగా మారిన బారామతి నియోజకవర్గంలో మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్‌పై సుప్రియా భారీ ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో సుప్రియా సూలేకు 7,32,312 ఓట్లు రాగా, సునేత్ర పవార్‌కు 5,73,979 ఓట్లు వచ్చాయి. గత సంవత్సరం తన తండ్రి శరద్ పవార్‌పై తిరుగుబాటు చేసి పార్టీని చీల్చిన అజిత్ పవార్ కుటుంబానికి బారామతి కంచుకోట. దీంతో ఆమె గెలవడం చాలా కష్టమని అంతా భావించారు. కానీ, ఎన్నికల్లో సీన్ రివర్స్ అయ్యింది. సుప్రియా భారీ మెజార్టీతో గెలుపొందింది.



**త్వరలో 'మహా' సంగ్రామం..**

ఇదిలా ఉండగా.. మహారాష్ట్రలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలపై ఆ రాష్ట్రంలోని ప్రధాన పార్టీలన్నీ దృష్టి సారించాయి. ఎన్‌సీపీ ఆధ్వర్యంలో శివస్వరాజ్య యాత్రను శుక్రవారం పూణెలోని జున్నార్‌లో గల చారిత్రాత్మక శివనేరి కోట నుంచి ప్రారంభించారు. ఆగష్టు 9వ తేదీన క్రాంతి మైదాన్‌లో మహాత్మా గాంధీ బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా 'క్విట్ ఇండియా' ఉద్యమానికి నాంది పలికారని.. అందుకు సింబాలిక్‌గానే ఈ రోజునే శివస్వరాజ్య యాత్రను చేపట్టినట్లు ఎన్‌సీపీ మహారాష్ట్ర చీఫ్ జయంత్ పాటిల్ చెప్పారు.

## ఆరు నెలల్లో సగంమంది జైలుకే...

**బెంగళూరు:** బీజేపీ పాలనలో అక్రమాలపై విచారణలు వివిధ దశల్లో ఉన్నాయని ఐటీబీటీ శాఖ మంత్రి ప్రియాంక ఖర్గే కొత్తబాంబు పేల్చారు. బెంగళూరులో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మధ్యంతర నివేదికలపై పరిశీలన జరుపుతున్నామని అన్నారు. వీటి ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. మరో ఆరు నెలల్లో బీజేపీ, జేడీఎస్‌కు చెందిన సగంమంది ముఖ్యనేతలు జైళ్లలో ఉంటారని, మిగిలిన సగంమంది బెయిల్‌పై ఉంటారని వ్యాఖ్యానించారు. గవర్నర్ ద్వారా ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర సాగుతోందని ఆరోపించారు. ఎవరో ఫిర్యాదు చేస్తే గవర్నర్ షోకాజ్ నోటీసులు ఇచ్చారని తెలిపారు. మాజీ మంత్రి మురుగేశ్ నిరాణిపై ఫిర్యాదు చేస్తే గవర్నర్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. గవర్నర్‌కు ఎక్కడి నుంచి సూచనలు వస్తున్నాయన్నారు. కొన్ని రాష్ట్రాల గవర్నర్లు హోదాకు తగినట్టు వ్యవహరించడం లేదని, కోర్టులు మందలించే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.



## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఒక్క సీటు కూడా రాదు : సౌరభ్ భరద్వాజ్

%ూఖ్రా% : త్వరలో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఒక్క సీటు కూడా రాదని ఢిల్లీ మంత్రి, ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ అన్నారు. ఎక్సైజ్ పాలసీ కేసులో ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాకు కోర్టు బెయిల్ మంజూరు చేసిన అనంతరం పార్టీ శ్రేణులు, ఢిల్లీ ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. మనీష్ సిసోడియా నివాసంలో ఆదివారం పార్టీ నేతలతో కీలక భేటీ జరిగిందని తెలిపారు. %ఈ సమావేశంలో రానున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పలు అంశాలపై చర్చించామని మంత్రి వెల్లడించారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా త్వరలోనే జైలు నుంచి బయటకు వస్తారని సౌరభ్ భరద్వాజ్ ధీమా వ్యక్తం చేశారు. కాగా, ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఆప్ నేత మనీష్ సిసోడియాకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని అంతకుముందు ఆ పార్టీ ఎంపీ సందీప్ పాఠక్ స్వాగతించారు. ఇది ఘన విజయమని, ఈ విజయం కేవలం తమదే కాదని, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ సాధించిన విజయమని ఆయన పేర్కొన్నారు. సర్వోన్నత న్యాయస్థానం మనీష్ సిసోడియాకు బెయిల్ మంజూరు చేస్తూ వెలువరించిన తీర్పు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదని చెప్పారు. ఈ తరహా నియంతృత్వ పోకడలు చెల్లవని, వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని ఎంతోకాలం సాగించలేరనేందుకు కోర్టు తీర్పు చెంపపెట్టు వంటిదని అన్నారు.


## బ్రిటిష్ పౌరసత్వం కేసులో రాహుల్ గాంధీని కాపాడుతున్న మోదీ, షా: సుబ్రమణ్య స్వామి

**పౌరసత్వం కేసులో సుబ్రమణ్య స్వామి విమర్శ**

న్యూఢిల్లీ : కాంగ్రెస్ నేత నేత రాహుల్ గాంధీని బ్రిటిష్ పౌరసత్వం కేసులో కాపాడుతున్న ప్రధాని మోదీ, హెూం మంత్రి అమిత్ షాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని బీజేపీ సీనియర్ నేత సుబ్రమణ్య స్వామి శనివారం హెచ్చరించారు. రాహుల్ 2003లో బ్రిటిష్ పౌరసత్వం తీసుకున్నారని, బ్యాక్‌ఆప్స్ అనే కంపెనీని లండన్‌లో ఏర్పాటు చేశారని, అందువల్ల ఆయన భారతీయ పౌరసత్వం చెల్లదని సుబ్రహ్మణ్య స్వామి ఆరోపిస్తున్నారు. రాహుల్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మోదీ, షాలను స్వామి ఎక్స్ పోస్ట్‌లో నిలదీశారు. ఈ అంశంపై తాను 2019లో విదేశాంగ శాఖకు చేసిన ఫిర్యాదు నకలును ఈ పోస్ట్‌లో జత చేశారు. అయితే, ఈ ఫిర్యాదు నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రాహుల్ గాంధీకి నోటీసు ఇచ్చినట్లు తెలుస్తున్నది.

## రాత్రికి, పగలుకు మధ్య.. నాసా షేర్‌చేసిన 'టెర్మినేటర్' చిత్రాలివి

వెలుగు మొదలైతే పగలు.. వెలుగు వెళ్లిపోతే రాత్రి.. ఈ రెండింటికి మధ్య ఉండేది సంధ్యా సమయం. మనకు ఇదే స్పష్టంగా కనిపించదు. కానీ ఆకాశం నుంచి చూస్తే.. వెలుగు, చీకట్ల మధ్య ఒక విభజన రేఖ కనిపిస్తుంది. భూమి తిరుగుతున్న కొద్దీ అది నిరంతరం కదులుతూనే ఉంటుంది. ఇలా రాత్రిని, పగలును విభజించే రేఖను సాంకేతికంగా 'టెర్మినేటర్' అని పిలుస్తారు.



**అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి చిత్రించి..**

భూమ్మీద దాదాపు అన్ని ప్రాంతాల్లో రోజూ రెండు సార్లు ఈ ప్రక్రియ జరుగుతుంది. టెర్మినేటర్ రేఖ వాటిపై నుంచి కదులుతూ వెళుతుంది. భూమికి 400 కిలోమీటర్ల ఎత్తున తిరుగుతున్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ టెర్మినేటర్ రేఖను నాసా చిత్రించింది. తాజాగా తమ ఇన్ స్టాగ్రామ్ అకౌంట్లో ఆ ఫొటోలను పోస్ట్ చేసింది.

**అంతరిక్షానికి భూమికి మధ్య కాంతులతో..**


ఈ చిత్రాల్లో.. అన్నింటికన్నా పైన నల్లని అంతరిక్షం.. దాని దిగువన నీలి రంగులో భూమి వాతావరణం.. దాని కింద భూమిపై పడి తెలుపు రంగులో ప్రతిఫలిస్తున్న కాంతి.. ఆ దిగువన బంగారు రంగులోని సంధ్యా సమయ కాంతి.. అన్నింటికన్నా కింద ఇంకా రాత్రి చీకటిలో ఉండి నలుపు రంగులో కనిపిస్తున్న భూమి కనిపిస్తున్నాయి.

# బీజేపీ నేతలకు ఏమైంది



**హైదరాబాద్ :** 8 ఎంపీ సీట్లు.. 8 మంది ఎమ్మెల్యేలు. ఇది తెలంగాణలో బీజేపీ ట్రాక్ రికార్డ్.. రోజురోజుకు పడిపోతున్న బీఆర్ఎస్ గ్రాఫ్ బీజేపీకి ఓ అవకాశం.. మరి ఆ అవకాశాన్ని బీజేపీ ఏ మేర అందిపుచ్చుకుంటుంది? ఈ క్వశ్చన్‌కు ఆన్సర్ జీరో అని చెప్పాలి. ఎందుకంటే ప్రస్తుతం బీజేపీలోనే కల్లోల పరిస్థితులు ఉన్నాయి. ఎంతలా అంటే ఉన్న ఎనిమిది ఎమ్మెల్యేలు కూడా పార్టీ మీటింగ్‌కు హాజరుకాలేనంత.. ఇంతకీ బీజేపీలో ఏం జరుగుతుంది?భవిష్యత్ ఎన్నికలు, పార్టీ విస్తరణ.. ఈ అజెండాతో బీజేపీ ఓ మీటింగ్‌కు పిలుపునిచ్చింది. ఈ మీటింగ్‌లో పార్టీ ఫ్యూచర్ పరిస్థితేంటో కానీ.. ప్రెసెంట్ అయితే ఏం బాగా లేదని తెలుస్తోంది. ఈ మీటింగ్‌కి టీచర్స్ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డితో పాటు ఏకంగా ఏడుగురు ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టారు. అటెండ్ అయ్యింది ఒకే ఒక్కరు. ఆయనే నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త.. అటు ఎమ్మెల్యేలు రాలేదు.. ఎమ్మెల్సీలూ రాలేదు. దీంతో మరోసారి ప్రచారం మొదలైంది. పార్టీ పెద్దలు, ఎమ్మెల్యేల మధ్య గ్యాప్ పెరిగింది అని.. మరి జరుగుతుంది కదా.. పార్టీ పెద్దలంతా వచ్చి.. నేతలు రాకపోతేమరి మీటింగ్‌కు ఎందుకు రాలేదు అంటే.. ఒక్కొక్కరిది ఒక్కో రీజన్.. పార్టీ ఆఫీస్‌కు కూత వేటు.. అంటే పిలిస్తే పలికేంత దూరంటో ఉండే రాజాసింగ్ కూడా.. పార్టీ ఆఫీస్ మొఖం చూడలేదు. చాలా రోజులుగా పార్టీ ప్రజాప్రతినిధుల్లో ఓ రకమైన అలక కనిపిస్తోంది. ఖచేయడం లేదని. అందుకే ఈ మీటింగ్‌కు లైట్ తీసుకున్నారనేది టాక్. నిజానికి తెలంగాణలో గతంలో కంటే మంచి పోజిషన్‌లో ఉంది. దానిని మరింత మెరుగుపరుచుకునే చాన్స్ తీసుకోవడం లేదు. ఎందుకంటే త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయి. ఈ టైమ్‌లో లీడర్సంతా కలిసికట్టగా ఎన్నికలకు రెడీ కావాలి. కానీ ఆ పరిస్థితులు లేవు. హైకమాండ్ కూడా ఇవన్నింటిని పరిశీలిస్తూనే ఉంది. అందుకే ఇలాగైతే కష్టమన్న భావనకు వచ్చినట్టుంది. అందుకే నేరుగా బీఎల్ సంతోష్‌తో పాటు మరికొంత మంది అ?రగ నేతలు ల్యాండ్ ఆయ్యారు.పార్టీ కార్యక్రమాల్లో ఏం జరుగుతుంది? అంతర్గత వ్యవహారాల్లో ఏం జరుగుతుంది? ఇలా అన్ని అంశాలపై కేంద్ర కార్యాలయానికి రిపోర్ట్స్ అందాలి. కానీ అలా జరగడం లేదనేది కమలనాథుల సర్కిల్స్‌లోనే టాక్ వినిపిస్తోంది. అంతేకాదు అధ్యక్ష బాధ్యతల మార్పు కూడా మరోసారి తెరపైకి వచ్చింది. అయితే 2028లో రాష్ట్రంలో అధికారంలోకి రావడమే అసలు టార్గెట్ అని తెలుస్తోంది.హైకమాండ్ దూరదృష్టితో ఉంటే.. లోకల్ నేతలు మాత్రం పరస్పర ఆరోపణలు, విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. మీకు మీరే.. మాకు మేమే అనే తీరు అర్థవంతంగా కనిపిస్తోంది. అధ్యక్ష పదవి కోసం రెండుగా చీలిపోయారు నేతలు. కొత్త, పాత అంటూ రెండు గ్రూప్‌లు కట్టేశారు.. మరి అసలు పరిస్థితేమో ఇలా ఉంది. పార్టీ పెద్దలేమో భారీ ఆశలతో వస్తున్నారు. ఇప్పటికైనా గ్రౌండ్ రియాలిటీ తెలుసుకొని నేతలను చక్కదిద్దకపోతే పరిస్థితులు మెరుగవ్వడం పక్కన పెడితే.. మరింత దిగజారడం ఖాయం.

## సెప్టెంబర్ 21, 25, 30 తేదీల్లో
# పంచాయితీ ఎన్నికలు?



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే పంచాయతీ పాలకవర్గాల కాలపరిమితి ముగిసి ఆరు నెలలు దాటడంతో ఇక ఆలస్యం చేయకూడదని భావిస్తోంది. ఇప్పటి వరకు అందుతున్న సమాచారాన్ని బట్టి పంచాయతీ ఎన్నికలను రాష్ట్రంలో మూడు దశల్లో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇందుకు దాదాపుగా సెప్టెంబర్ 21, 25, 30 తేదీల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది.ఇందుకు అనుగుణంగా పంచాయతీరాజ్ శాఖ కసరత్తు చేస్తోంది. అధికారులు ఎన్నికలు నిర్వహించే తేదీలు, ఓటర్ల జాబితా ప్రస్తుత పరిస్థితి తదితర అంశాలను పరిశీలిస్తున్నారు. వారం రోజుల పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు బయలు దేరి వెళ్లారు. ఆయన తిరిగి వచ్చేసరికి పంచాయతీ ఎన్నికల నిర్వహణ అంశం కొలిక్కి వస్తుందని చెబుతున్నారు. ముఖ్యమంత్రి రాగానే ఆయన ఆదేశాలతో ఎన్నికలకు నగరా మోగుతుంది. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేస్తుంది.సెప్టెంబర్ నెలలో ఎన్నికలకు వెళ్లేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలపై పంచాయతీరాజ్ శాఖ అధ్యనం చేస్తోంది. ఇప్పటికే గ్రామ పంచాయతీల సర్పంచ్‌ల పదవీ కాలం ఫిబ్రవరి 2న ముగిసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన ప్రవేశ పెట్టింది. నాటి నుంచి నేటి వరకు గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. అయితే సర్పంచ్ ఎన్నికలు ఇప్పటికే నిర్వహించాల్సి ఉండగా ప్రభుత్వం దాన్ని పోస్ట్ ఫోన్ చేస్తూ వస్తుంది. అయితే రాజకీయ విశ్లేషకులు మాత్రం రుణమాఫీ అనంతరం గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో రెండు విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసింది. అలాగే ఆగస్టు నెల చివరి వరకు మూడో విడత రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం హామి ఇచ్చింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ నేతలు పలుమార్లు సర్పంచ్ ఎన్నికలపై సమావేశం అయ్యారు. మాజీలుగా మారిన సర్పంచ్‌లు రోడ్డెక్కారు.తమ హయాంలో అప్పులు చేసి పనులు చేశామని, బిల్లులు రాక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సచివాలయం ముట్టడికి యత్నించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించి అనంతరం కొత్త పాలకవర్గాలు కొలువుదీరితే ఆర్థిక సంఘం నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. కేంద్రం నుంచి వచ్చే నిధులతో సర్పంచ్‌లకు ఉన్న బకాయిలు చెల్లించడం ద్వారా సమస్య నుంచి బయటపడవచ్చునని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా ఎన్నికలు వీలైనంత వేగంగా సెప్టెంబర్ 21, 25, 30 తేదీల్లో మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్నట్లు పంచాయతీరాజ్ శాఖ వర్గాల సమాచారం. ఎన్నికలు పూర్తయిన వెంటనే ఫలితాలు వెలువడగానే కొత్తగా ఎన్నుకోబడిన సర్పంచ్‌లు అక్టోబర్ మొదటి వారంలో ప్రమాణ స్వీకారం చేస్తారని తెలుస్తోంది.

# దసరా నాటికి కొత్త టీచర్లు



రాష్ట్రంలో దసరా నాటికి కొత్త టీచర్లు విధుల్లో చేరనున్నారు. సెప్టెంబర్ చివరి నాటికి డిఎస్‌సి ద్వారా ఉపాధ్యాయుల నియామక ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించిన డిఎస్‌సి పరీక్షలు ఈనెల 5వ తేదీతో ముగిసాయి. గత 18వ తేదీన ప్రారంభమైన ఈ పరీక్షలను 55 కేంద్రాలలో షిఫ్టుల వారీగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించారు. డిఎస్‌సి పరీక్షలు ముగిసిన నేపథ్యంలో ఆయా ప్రశ్నాపత్రాలకు సంబంధించిన ప్రాథమిక కీ లను ఒకటి రెండు రోజుల్లో విడుదల చేయనున్నారు. అనంతరం ప్రాథమిక కీ లపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. నిపుణుల కమిటీ అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత ఆయా ప్రశ్నాపత్రాల తుది కీ ఖరారు చేస్తారు. ఈ ప్రక్రియ దాదాపు రెండు వారాలలో ముగియనుంది. ఈసారి ఆన్‌లైన్ విధానంలో డిఎస్‌సి నిర్వహించిన నేపథ్యంలో తుది కీ ఖరారైన వారం పది రోజుల్లో ఫలితాలు వెల్లడించే అవకాశం ఉంటుంది. అంటే సెప్టెంబర్ నెలలో డిఎస్‌సి ఫలితాలు వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి. డిఎస్‌సి ఫలితాలు వెలువడిన తర్వాత ఆయా పోస్టులకు 1:3 నిష్పత్తిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. ఈ ఏడాది అక్టోంబర్ 12వ తేదీన దసరా పండుగ ఉన్నది. సెప్టెంబర్ చివరి నాటికి ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తయితే దసరా నాటికి కొత్త టీచర్లు విధుల్లో చేరనున్నారు.డిఎస్‌సి పరీక్షలకు మొత్తం 2,79,957 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 2,45,263(87.61 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు 1,61,745 మందికి 1,37,872 (85.24 శాతం), సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జిటి) పోస్టులకు 88,005కి 81,053 (92.10 శాతం), లాంగ్వేజ్ పండిట్ పోస్టులకు 18,211కు 16,092(88.36 శాతం), పిఇటి పోస్టులకు 11,996కు 10,246(85.41 శాతం) మంది హాజరయ్యారు. రాష్ట్రంలో తొలిసారి కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సిబిటి) విధానంలో డిఎస్‌సి పరీక్ష నిర్వహించారు.ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తయి కొత్త టీచర్లు విధుల్లో చేరేంతవరకు ప్రస్తుతం ఉన్న టీచర్లను పాఠశాల విద్యాశాఖ సర్దుబాటు చేసింది. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీల తర్వాత కొన్ని పాఠశాలల్లో టీచర్లు ఎక్కువగా ఉండగా, మరికొన్ని పాఠశాలల్లో తక్కువగా ఉన్నారు. అయితే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సమీప పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులను తాత్కాలికంగా సర్దుబాటు చేశారు. కొత్త టీచర్లు వచ్చిన తర్వాత విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించనున్నారు. కొత్త టీచర్లు విధుల్లో చేరిన తర్వాత విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల కేటాయించేందుకు పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపడుతోంది.

## బీజేపీకి ఆంధ్రా తీపి అయితే...
## తెలంగాణ చేదు అయిందా?

-మొదటిపేజీ తరువాయి

చేశాయన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో అబద్దాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీలకు చెరో 8 ఎంపీ సీట్లను ఇస్తే తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ హామీని అమలు చేయడం లేదని విమర్శించారు. మహిళలకు రూ.2500, పెన్షన్ పెంపు వంటి హామీలను నెరవేర్చలేదన్నారు. బెల్ట్ దుకాణాలను బంద్ చేస్తానన్న కాంగ్రెస్ ఇప్పుడు మల్లీ గల్లీకో బెల్ట్ దుకాణం తెరిచిందన్నారు. మద్యం విషయంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు విమర్శలు చేసిన కాంగ్రెస్ ఇప్పుడేం చేస్తుందని నిలదీశారు. మద్యంపై బడ్జెట్‌లో గత ఏడాది కంటే ఈసారి రూ.7,300 కోట్లు ఎక్కువగా పెంచారన్నారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఆ హామీ ఎక్కడకు పోయిందో చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ నేతలు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మేడిగడ్డలో రెండు పిల్లర్లు కూలిపోతే కాళేశ్వరం ప్రాజెక్టే కూలిపోయినట్లుగా ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం కూలిపోతే రంగనాయకసాగర్‌లోకి నీళ్లు ఎలా వచ్చాయో చెప్పాలన్నారు.

## నందికొట్కూరులో సిద్ధార్ధరెడ్డికి చెక్...



**కర్నూలు :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో నందికొట్కూరు నియోజకవర్గంలో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి హవాకు టీడీపీ పూర్తి స్థాయిలో చెక్ పెడుతోంది. ఇప్పటికే సార్వత్రిక ఎన్నికల్లో పసుపు జెండా ఎగిరింది. ఇప్పుడు మున్సిపాలిటీ లో పాగా వేసేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా మున్సిపాలిటీ లో ఉన్న కౌన్సిలర్లు ను తన వైపు తిప్పుకుంది. మున్సిపాలిటీపై పసుపు జెండా ను ఎగుర వేసేందుకు సిద్దమైంది. గత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిది. 13 జిల్లాలుగా ఉన్న రాష్ట్రంలో కేవలం రెండు మున్సిపాలిటీ ల్లో మాత్రమే టీడీపీ విజయం సాధించింది. ఎన్నికల తర్వాత ఈ లెక్కలు మారుతున్నాయి. నంద్యాల జిల్లా నందికొట్కూరులో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ ఖాతాలో ఉన్న నందికొట్కూరు పురపాలక ను ప్రస్తుతం టీడీపీ కైవసం చేసుకునే అవకాశం కనిపిస్తోంది. రెండు మూడు నెలల్లో క్రితం మున్సిపాలిటీలో మెజార్టీ కౌన్సిలర్లు వైసిపి కి గుడ్ బై చెప్పి సైకిల్ ఎక్కారు. మూడేళ్ల క్రితం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వైసిపి పార్టీ ఏకపక్షంగా మున్సిపాలిటీలను చేజిక్కించుకుంది. అధికారంలోకి కూటమి రావడంతో ఇపుడు టీడీపీ నేతలు పట్టు సాధించుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. నందికొట్కూరు మున్సిపాలిటీలో మొత్తం 29 వార్డులు ఉండగా వైసీపీ 21,ఇండిపెండెంట్ 7 టిడిపి 1 గా గెలుపొందారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి శాప్ ఛైర్మెన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి కనుసన్నల్లోనే పురపాలక సంఘం నడిచేది. అక్కడ ఎమ్మెల్యేగా ఎవరున్నా కూడా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి హవా నడిచేది. అయితే వైసీపీ అధికారం కోల్పోవడం... టీడీపీ అధికారంలోకి రావడంతో వైసీపీ కి చెందిన కౌన్సిలర్లు జంప్ జిలానిలు అయ్యారు. ప్రధానంగా బైరెడ్డి సిద్దార్థ రెడ్డి వర్గంగా ఉన్న మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి తో సహా కొంత మంది కౌన్సిలర్లు వైసీపీని వీడి టిడిపి కండువా కప్పుకున్నారు. మరి కొంతమంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో సైకిల్ ఎక్కారు. దింతో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి వర్గం పూర్తిగా టీడీపీలో చేరిపోయినట్లయిందినంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలో ఎవరు ఎమ్మెల్యేగా గెలుపొందాలన్న సిద్ధార్థ రెడ్డి ఆశీస్సులు కచ్చితంగా కావాల్సిందే. ఎమ్మెల్యే అయినప్పటికీ సిద్ధార్థ రెడ్డి చెప్పిందే అక్కడ నడుస్తుంది అనటంలో అతిగా శక్తి లేదు. ముమ్మందు కూడా సిద్ధార్థ రెడ్డి వర్గాన్ని బలహీన పరిచి నందికొట్కూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ క్యాడర్‌ను బలపర్చడానికి టీడీపీ నేతలు గట్టిగా ప్రయత్నిస్తున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నిక అభ్యర్థులకు కొత్త కష్టం

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ లో సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వచ్చి రెండు నెలలు అయింది. అప్పుడే మరో ఎన్నిక వచ్చింది. ఈ సారి ఎమ్మెల్సీ ఎన్నిక. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నిక. వైసీపీకి చెందిన ఎమ్మెల్సీ రాజీనామా చేసి వేరే పార్టీలో చేరి ఎమ్మెల్యేగా గెలిచారు. వైసీపీ కూడా ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయింది. అయితే స్థానిక సంస్థల ఓటర్లు అంతా తమ వారే కాబట్టి గెలిచి తీరుతామని ఎన్నికల బరిలో నిలవాల్సిందేనని జగన్ నిర్ణయించుకున్నారు. టీడీపీని ఢీకొట్టాలంటే సీనియర్ నేత అవసరమని బొత్స సత్యనారాయణ పేరు ఖరారు చేశారు. తానే స్వయంగా ఓటర్లను ఇంటికి పిలిపించుకుని మాట్లాడి.. పక్క చూపులు చూడవద్దని కోరుతున్నారు. అటు నుంచి అటు క్యాంపునకు తరలిస్తున్నారు. అయితే వైసీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వైనం చూసి ఆ పార్టీ ఓటర్లు ఆశలు పెంచుకుంటున్నారు. ఎంతిస్తారని ఆరా తీస్తున్నారు. పాడేరు, అరకు నియోజకవర్గాలకు చెందిన వైసీపీ స్థానిక ప్రతినిధులతో జగన్ బుధవారం సమావేశమయ్యారు. గురువారం మరో మూడు నియోజకవర్గాల వారితో సమావేశమయ్యారు. శుక్రవారం కూడా కొంత మంది స్థానిక సంస్థల ఓటర్లతో సమావేశం అయి.. వారికి తన సందేశం ఇస్తారు. తర్వాత అందర్నీ క్యాంపులకు తరలిస్తారు. తమకు ఆరు వందల మంది ఓటర్ల మద్దతు ఉందని.. టీడీపీ కూటమికి రెండు వందల యాభై మంది కూడా మద్దతు లేదని వైసీపీ వాదిస్తోంది. క్యాంపులకు తీసుకెళ్తారని ముందే తెలియడంతో వైసీపీ ఓటర్లు కుటుంబాలతో సహా వచ్చేశారు. అందర్నీ విహారయాత్రకు తీసుకెళ్లారు. నెలాఖరున పోలింగ్ జరిగే వరకూ వారిని వైసీపీ అధినాయకత్వం జాగ్రత్తగా చూసుకోవాల్సి ఉంది. వందల మందిని ఇలా విహారయాత్రకు తీసుకెళ్లి దాదాపుగా ఇరవై రోజుల పాటు చూసుకోవాల్సి ఉంటుంది. ఓటర్లే కాదు.. వారి కుటుంబసభ్యులు కూడా రావడంతో పెనుభారంగా మారుతోంది.గతంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగేవి. గతంలో వైసీపీ తరపున వంశీకృష్ణ శ్రీనివాస్ ఏకగ్రీవంగానే ఎన్నికయ్యారు. అలా ఎన్నికలు జరిగితే స్థానిక సంస్థల ప్రతినిధులకు ఓటు వేసే అవకాశం ఉండదు. ఎవరూ ఓటు అడగరు. కానీ హోరాహోరీ పోరు సాగుతున్నప్పుడు మాత్రం వారికి లక్కీ చాన్స్ వచ్చినట్లే. ఎందుకంటే. స్థానిక సంస్థల్లో అత్యధిక మంది ఎంపీటీసీలు ఉంటారు. వారిలో ఆర్థికంగా స్థిరపడిన వారు తక్కువగానే ఉంటారు. ముఖ్యంగా అరకు, పాడేరు వంటి నియోజకవర్గాల్లో గిరిజన స్థానిక ప్రతినిధులు నిరుపేదలే ఉంటారు. వారందరూ.. ఓటుకు ఎంతో కొంత ఆశిస్తూ ఉంటారు. అదే పరిస్థితి వైసీపీ నేతలకు ఎదురవుతోంది. ఓటుకు ఎంతిస్తారంటారు .. అని తమను క్యాంపులకు తరలిస్తున్న పార్టీ నేతల్ని ప్రశ్నిస్తున్నారు. దీనికి ఏం సమాధానం చెప్పాలో వైసీపీ ముఖ్య నేతలకు అర్థం కావడం లేదు. చివరిలో చూద్దామని చెప్పి బస్సులు ఎక్కిస్తున్నారు. తమ ఓట్లు ఎంతో కీలకం కావడంతో.. దండిగా డబ్బులిస్తారని ఆశలు పెట్టుకుంటున్నారు. ఇంతా చేసి రెండు, మూడు లక్షలన్నా ఇవ్వకపోతే వారు అసంతృప్తికి గురయ్యే అవకాశం ఉంది. మరో వైపు టీడీపీ కూటమి అధికారంలో ఉంది. పెద్ద ఎత్తున స్థానిక నేతల్ని ఆకర్షిస్తున్నారు. వారు డబ్బులివ్వకపోయినా ప్రభుత్వంతో పనులుంటాయి. అందుకే ప్రభుత్వాన్ని కాదనలేని పరిస్థితి ఉంటుంది. ఓట్లేస్తారన్న నమ్మకం కూడా లేదు. ఇలాంటి పరిస్థితుల్లో భారీగా ఖర్చు పెట్టుకోవడం మంచిదేనా అన్న భావనలో అభ్యర్థి బొత్స ఉన్నారు. అయితే ఈ ఎన్నికను జగన్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. కూటమిని ఓడించడం ద్వారా ప్రజా వ్యతిరేకత పెరిగిందని ఆయన చెప్పాలనుకుంటున్నారు. అందుకే ఖర్చుకు వెనకాడబోరని వైసీపీ వర్గాలంటున్నాయి.ఎంత మంది ఓటర్లు వైసీపీ క్యాంపునకు వెళ్లారో కానీ.. టీడీపీ కూటమి కూడా క్యాంపును నిర్వహిస్తోంది. సీఎం రమేష్ సహా ముఖ్యమైన నేతలంతా ఈ ఎన్నిక బాధ్యతను తీసుకున్నారు. పైగా అధికారం ఉంది. అందుకే వైసీపీ క్యాంపులోకి వెళ్లినా వారితో ఎలా ఓట్లు వేయించుకోవాలో తెలుసన్నట్లుగా వారు ఉన్నారు. విశాఖ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నికల్లో ఏం జరిగిందో చూశారుగా అని టీడీపీ నేతలు టీజ్ చేస్తున్నారు. దీంతో ఖర్చుకు ఖర్చు.. ఓటమికి ఓటమి మిగులుతుందా అని.. వైసీపీ నేతలు మథనపడే పరిస్థితి కనిపిస్తోంది.

## సంపాదకీయం

# ఉపకులాల రిజర్వేషన్ సరే... లెక్కలు సంగతేంటీ

ఆధిపత్య కులాలను చేర్చడం లేదా రిజర్వేషన్ ప్రయోజనాల నుండి అర్హులైన కులాలను మినహాయించడం వంటి వివరాలు కూడా ఖచ్చితమైన డేటా అందుబా టులో ఉన్నట్లయితే మాత్రమే నిర్ధారించబడతాయి. ఈ నేపథ్యంలోనే కులనిర్మూలన దృక్పథాన్ని సమర్థించే ప్రజాస్వామిక శక్తులన్నీ అఖిల భారత కుల గణనను గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. జనాభా వారీగా కుల డేటా ఆధారంగా రిజర్వేషన్ల విస్తరణకు కూడా ఇది ఉపయోగప డుతుంది. కులగణన జరిపినట్లయితే కుల గణన డేటాను ఏర్పాటు చేసినట్లయితే ఫాసిస్ట్ శక్తులు భారత, రాష్ట్ర పగ్గాలను నియంత్రించడానికి భయపడుతున్నారు. అందువల్ల వారు అఖిల భారత కులగణనను సామాజిక సామరస్యాన్ని నాశనం చేస్తుందని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.అత్యంత అణగారిన కులసమూహాలు భరిస్తున్న చారిత్రక అన్యాయాలను తొలగించే సాధనంగా భారతదేశంలో కుల ఆధారిత రిజర్వేషన్ మొత్తం మార్గం (పథం) అనేక సామాజిక, -రాజకీయ, చట్టపరమైన సవాళ్లతో చుట్టుముట్టబడింది. నేడు మన ముందున్నటువంటి కీలకమైన ముఖ్య అంశం ఏమిటంటే మనుస్మృతిచే ఉపమానవులుగా భావించబడిన 'అంటరాని' షెడ్యూల్డ్ కులం (ఎస్సి) లేదా 'దళితులు'లోని ఉప-కుల సమూహాల మధ్య రిజర్వేషన్ ప్రయోజనాల అసమాన పంపిణీ గురించి నేడు చర్చ జరుగుతున్నది. దీనికి సంబంధించి, కొన్ని రాష్ట్ర శాసన సభలు ఉపకులాల ఆధారంగా రిజర్వేషన్ కోసం చట్టాలను రూపొందించినప్పటికీ, 2009 నుండి ఉపకుల రిజర్వేషన్లు అమలులో మాత్రం దీనికి సంబంధించి తమిళనాడు రాష్ట్రంలో మాత్రమే అత్యంత విజయవంతమైనది. మరోవైపు, కర్ణాటకలో ఉపకులాల రిజర్వేషన్‌పై 2012లో సదాశివ కమిషన్ తన నివేదికను సమర్పించింది. కర్ణాటకలోని వరుసగా వచ్చిన ప్రభుత్వాలు అది సిఫార్సు చేసిన షెడ్యూల్డ్ కులాల అంతర్గత కోటాను అమలు చేయలేకపోయాయి. అయితే అఖిల భారతస్థాయిలో ఉపకుల సమూహాల మధ్య రిజర్వేషన్ల అసమాన పంపిణీతో సహా కులాంతర అసమానతలు, అసమానతలకు సంబంధించి సమగ్రమైన, ఖచ్చితమైన డేటా ఇప్పటికీ లేదు. అటువంటి డేటా గనుక ఉన్నట్లయితే షెడ్యూల్డ్ కులములు/ షెడ్యూల్డ్ తెగలులోని అత్యంత వెనుకబడిన, అట్టడుగు వర్గాలను గుర్తించడంలో, వారి సమర్థవంతమైన అభ్యున్నతికి సంబంధించిన విధానాలను రూపొందించడంలో కూడా సహాయపడుతుంది. ఆధిపత్య కులాలను చేర్చడం లేదా రిజర్వేషన్ ప్రయోజనాల నుండి అర్హులైన కులాలను మినహాయించడం వంటి వివరాలు కూడా ఖచ్చితమైన డేటా అందుబాటులో ఉన్నట్లయితే మాత్రమే నిర్ధారించబడతాయి. ఈనేపథ్యంలోనే కులనిర్మూలన దృక్పథాన్ని సమర్థించే ప్రజాస్వామిక శక్తులన్నీ అఖిల భారత కుల గణనను గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. జనాభావారీగా కుల డేటా ఆధారంగా రిజర్వేషన్ల విస్తరణకు కూడా ఇది ఉపయోగపడుతుందికులగణన జరిపినట్లయితే కుల గణన డేటాను ఏర్పాటు చేసినట్లయితే మనువాద బ్రాహ్మణ, ఫాసిస్ట్ శక్తులు భారత, రాష్ట్ర పగ్గాలను నియంత్రించడానికి భయపడుతున్నారు. అందువల్ల వారు అఖిల భారత కుల గణనను సామాజిక సామరస్యాన్ని నాశనం చేస్తుందని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మరోవైపు కుల నిర్మూలన దిశలో మొదటి అడుగువేయాలనే దానికి కుల గణన అనివార్యమైన చర్య. కులం నిర్దిష్ట వాస్తవికతను గుర్తించడానికి కులగణన ప్రధానంగా ఎంతో ఉపయోగపడుతుంది. ఎస్సి, ఎస్టిలకు ఉపకుల రిజర్వేషన్లపై ఏడుగురు సభ్యులతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం ఆగస్టు 2వ తేదీ ఇచ్చిన తీర్పు ప్రాధాన్యత సంతరించుకుంది. కులాంతర అసమానతలను నిర్ణయించడానికి మొదటి అడుగు అయిన అనివార్యమైన, విశ్వసనీయమైన కులగణన ఆవశ్యకత గురించి ఈ తీర్పు అసలు ప్రస్తావించలేదు. తమ పరిశీలనలో 'ఉప-కులం' తీర్పులో భాగమైన న్యాయమూర్తులు కూడా కట్టుబడి ఉండకపోయినా, షెడ్యూల్డ్ కులాల వర్గానికి కూడా 'క్రీమీలేయర్' అజెండాను విస్తరించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారని వెల్లడించారు.తీర్పులో భాగమైన జస్టిస్ బిఆర్ గవాయ్ ప్రత్యేకించి రిజర్వేషన్ ప్రయోజనాల నుండి వారిని పూర్తిగా మినహాయించడానికి 'ఎస్సిలు, ఎస్టిలలో క్రీమీలేయర్‌ని గుర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ఒక విధానాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ఆర్థికస్థితి మార్పు అనేది అంటరానితనం, కుల అణచివేతను మార్చదు అనే అవగాహనను ఇది ఘోరంగా ఉల్లంఘించడమే అవుతుంది. ఒకవైపు క్రీమీలేయర్, ఆర్థికంగా బలహీన వర్గాల (ఇడబ్ల్యు ఎస్) రిజర్వేషన్‌లు రెండింటినీ సమర్థిస్తూ అదే సమయం లో షెడ్యూల్డ్ కులం/ షెడ్యూల్డ్ తెగలులో ఉపకులాల రిజర్వేషన్‌పై సుప్రీంకోర్టు తీర్పుతో పాటు నిలబడిన హిందుత్వ ఫాసిస్ట్ శక్తుల మొత్తం వర్ణపటం కూడా ఇదే దృక్పథాన్ని పంచుకుంటుంది. ఒకవైపు సుప్రీం కోర్టు ఉపకుల తీర్పును సమర్థిస్తూ, మరొక వైపు వ్యతిరేకిస్తున్న శక్తులు, వారి మిత్రపక్షాల ద్వంద్వ ఆటను అన్ని కుల వ్యతిరేక ప్రజాతంత్ర శక్తులు చూడాల్సిన సమయం ఆసన్నమైంది. కులగణన ద్వారా కులానికి సంబంధించిన నిర్దిష్టమైన, సాక్ష్యం- ఆధారిత డేటాను సేకరించడం, బహిరంగంగా విడుదల చేయడంపై వారికి అయిష్టత. ఈ చర్య ద్వారా బ్రాహ్మణ పాలక వర్గాల ఉద్దేశం ఎస్సి/ ఎస్టి రిజర్వేషన్‌లను పలుచన చేయడం, అయోమయాన్ని నాటడం, అంటరాని, అణగారిన కులాల మధ్య అనైక్యతను బలోపేతం చేయడం దీన్ని ముఖ్య ఉద్దేశం. ఇది అత్యంత అణగారిన వర్గాలను మోసం చేయడం కోసమే ఉద్దేశించినది.

# నీట్‌లో వెనకబడుతున్నాం!




నీట్ ఫలితాలు వెలువడిన వెంటనే కొద్దిమంది తెలుగు విద్యార్థులకు వచ్చిన జాతీయ ర్యాంకుల గురించి కార్పొరేట్ కళాశాలలు చేస్తున్న మితిమీరిన వ్యాపార ప్రకటనలతో అనేక వాస్తవాలు మరుగున పడిపోతున్నాయి.అయితే ఆ ఫలితాలను నిశితంగా గమనిస్తే మేడిపండు సామెత గుర్తుకు వస్తుంది. 2019 నుంచి 2024 వరకు వచ్చిన ఫలితాలను విశ్లేషిస్తే దిగ్భ్రాంతికరమైన వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. తెలుగు రాష్ట్రాల్లో నీట్ ఆల్ ఇండియా కోటా కింద మన ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లోని 15% సీట్లు అంటే దాదాపు వెయ్యి సీట్లు ఏటా కేటాయిస్తున్నాం. అయితే మన విద్యా ర్థులు అందులో గరిష్టంగా 250 సీట్లకు మించి పొందలేని పరిస్థితి నెలకొని ఉంది. దీనికి ముఖ్య కారణం ఇంటర్మీడియట్ విద్య పూర్తిగా కార్పొరేట్ కళాశాలల ఆధీనంలో ఉండడం, కార్పొరేట్ కళాశాలలపై ప్రభుత్వ అజమాయిషీ మాత్రం లేకపోవడం. పైగా డబ్బే ప్రధానంగా పనిచేసే కార్పొరేట్ కళాశాలలు విద్యార్థులను ప్రతిభ ఆధారం గా వివిధ సెక్షన్లుగా విడగొట్టి అత్యంత ప్రతిభ కనబరిచే కొన్ని సెక్షన్లకే నాణ్యమైన విద్యను అందించడం, మిగిలిన విద్యార్థులపై ఎటువంటి శ్రద్ధ పెట్టకపోవడం వంటి కారణాలు జాతీయ స్థాయిలో మన విద్యార్థుల సంఖ్యను తగ్గేలా చేస్తున్నాయి. 2019లో అఖిల భారత స్థాయిలో 50వేలలోపు ర్యాంకు సాధించిన ఆంధ్రప్రదేశ్ విద్యార్థుల సంఖ్య 2856 (5.7%)గా ఉంటే 2024లో అది కేవలం 1400 (2.8%). అదేవిధంగా 50 వేలలోపు ర్యాంకు సాధించిన తెలంగాణ విద్యార్థులు 2019లో 1500 (3%) పైగా ఉంటే ఈ సంవత్సరం కేవలం 673 (1.3%). దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్ణాటక మనకన్నా రెండు, మూడు రెట్లు మెరుగైన ఫలితాలను సాధిస్తున్నాయి. దేశంలోనే అత్యంత వెనుకబడిన రాష్ట్రంగా పేరొందిన బిహార్ కూడా మనకన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తోంది. అఖిల భారత స్థాయిలో ఉత్తమ ర్యాంక్‌లు సాధించిన తెలుగు విద్యార్థుల శాతం గణనీయంగా తగ్గడం వలన దేశంలో పేరొందిన ఎయిమ్స్, జిప్మర్ మొదలైన వైద్య కళాశాలల్లో ప్రవేశించే తెలుగు విద్యార్థుల సంఖ్య బాగా తగ్గిపోతోంది. అదే విధంగా నీట్ ఆల్ ఇండియా కోటాలో మన విద్యార్థులు ఇతర రాష్ట్రాల విద్యార్థులతో పోటీపడలేక పోవడం వలన మనం వందలాది మెడికల్ సీట్లను నష్టపోతున్నాం. తెలుగు రాష్ట్రాల నీట్ ఆల్ ఇండియా కోటా కింద మన ప్రభుత్వ మెడి కల్ కాలేజీల్లోని 15% సీట్లు అంటే దాదాపు వెయ్యి సీట్లు ఏటా కేటాయిస్తున్నాం. అయితే మన విద్యార్థులు అందులో గరిష్టంగా 250 సీట్లకు మించి పొందలేని పరిస్థితి నెలకొని ఉంది. దీనికి ముఖ్య కారణం ఇంటర్మీడియట్ విద్య పూర్తిగా కార్పొరేట్ కళాశాలల ఆధీనంలో ఉండడం, కార్పొరేట్ కళాశాలలపై ప్రభుత్వ అజమాయిషీ ఏమాత్రం లేకపోవడం. డబ్బే ప్రధానంగా పనిచేసే కార్పొరేట్ కళాశాలలు విద్యార్థులను ప్రతిభ ఆధారంగా వివిధ సెక్షన్లుగా విడగొట్టి అత్యంత ప్రతిభ కనబరిచే కొన్ని సెక్షన్లకే నాణ్యమైన విద్యను అందిం చడం, మిగిలిన విద్యార్థులపై ఎటువంటి శ్రద్ధ పెట్టకపోవడం వంటి కారణాలు జాతీయ స్థాయిలో మన విద్యార్థుల సంఖ్యను తగ్గేలా చేస్తున్నాయి. ప్రభుత్వం వేల కోట్లు ఖర్చుపెట్టి నిర్వహిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలల్లోని వందలాది మెడికల్ సీట్లు ఇతర రాష్ట్రాల వారికే ఉపయోగపడుతున్నాయి. దీని వలన ప్రభుత్వానికి ఆర్థిక భారం తప్ప మన విద్యార్థులకు ఉపయోగం ఏమీ లేకుండా పోతుం ది. ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యపై దృష్టి పెట్టి, వ్యాపార దృక్పథంతో కార్పొరేట్ కళాశాలలు చేస్తున్న అనైతిక విధానాలకు అడ్డుకట్ట వేయాలి. విద్యార్థులందరికీ ఒకే విధమైన నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్య అందే విధంగా కృషి చేయాలి. ఆంధ్రప్రదేశ్ కన్నా చిన్న రాష్ట్రమైన కేరళ విద్యార్థులు ఏపీ విద్యార్థుల కన్నా 167% అధికంగా అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నా రు. కేరళ, ఇతర దక్షిణాది రాష్ట్రాల్లో అవలంబిస్తున్న ఇంటర్మీడియట్ విద్యా విధానాన్ని ఏపీ ప్రభుత్వం అధ్యయనం చేసి ఇక్కడ అమలు చేసినట్లయితే వైద్య విద్య కోసం ప్రభుత్వం ఖర్చు పెడుతున్న వేల కోట్ల రూపాయలు వృధా కాకుండా మన విద్యార్థులకే ఉపయోగపడతాయి. ప్రభుత్వమే ప్రతి జిల్లా కేంద్రంలో ప్రతిభావంతులైన 5వేల మంది విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో ఇంటర్మీడియట్ విద్యను గురుకుల పద్ధతిలో అందజేసినట్లయితే తల్లిదండ్రులను ఆర్థిక ఇబ్బందులకు గురి కాకుండా కాపాడడమే కాకుండా ప్రతిభావంతులైన పేద విద్యార్థులను ప్రోత్సాహించినట్లు అవుతుంది. తెలం గాణ ప్రభుత్వం కూడా సత్వర నిర్ణయాలు తీసుకుని మన విద్యార్థులకు ప్రయోజనం సిద్ధింపజేయాల్సి ఉంది.

# సింహ జాతి అంతరించిపోతున్నదా!

'అడవులకే రాజులు (కింగ్ ఆఫ్ ఫారెస్ట్)' రాజఠీవి కలిగిన సింహాలు. అటవీ అందాలకే అవి దర్పణాలు. వన్యప్రాణులకే అవి రారాజులు. గంభీరమైన నడక, ఐదు మైళ్ల మేరకు వినిపించగల సింహ సమూహాల గర్జనలు వాటికి మాత్రమే సొంతం. మాంసాహార జీవుల్లో పెద్ద పిల్లి జాతికి చెందిన సింహాన్ని 'పాంథెరో లియో' అనబడే శాస్త్రీయ నామంతో పిలుస్తాం. సింహాలు వయసుతో నిమిత్తం లేకుండా అత్యంత ఆకర్షణీయ భారీ శరీర సౌష్టవంతో సమూహాలుగా మనుగడ కొనసాగిస్తూ, గడ్డి పెరిగే మైదాన ప్రాంతాల్లో నివసిస్తాయి. ఆడ సింహాలు తమ సంతానాన్ని పోషించే బాధ్యతను తీసుకుంటాయి. ప్రపంచవ్యాప్తంగా శతాబ్దం క్రితం లక్షల్లో ఉన్న సింహాల జనాభా నేడు యాభై వేల వరకు తగ్గిపోవడం సోచనీయం. ప్రాణ భయంతో సింహాలను వేటాడి చంపడం, వ్యాపార రీత్యా వల పన్ని పట్టుకోవడం, వాటి సహజసిద్ధ ఆవాసాలైన అడవులను నరికివేయడం, వాతావరణ ప్రతికూల మార్పులు, సరైన ఆహారం దొరక్క పోవడం లాంటి మానవ ప్రమేయ కారణాలతో సింహ జాతి జనాభా క్రమంగా తగ్గుతూ రానున్న ఏండ్లలో అంతరించే అంచుకు చేరవచ్చని జంతు అభిమానులు, పర్యావరణ ప్రేమికులు అభిప్రాయపడుతున్నారు. సింహాలు, వన్య ప్రాణులను కాపాడాలనే యజ్ఞాన్ని జీవిత లక్ష్యంగా నిర్ణయించుకున్న డెరెక్, బెవెర్లీ జోబర్ట్ దంపతుల చొరవతో 2013 నుంచి ప్రతి ఏట 10 ఆగష్టున విశ్వ దేశాలు 'ప్రపంచ సింహాల దినం(వరల్డ్ లయన్ డే)' పాటించుట ఆనవాయితీగా మారింది. ఒకప్పుడు పలు దేశాల్లో కనిపించిన సింహాలు నేడు ఇండియా, దక్షిణ సబ్-సహారా ఆఫ్రికా ప్రాంతాల్లో మాత్రమే అధికంగా కనిపిస్తున్నాయి. సింహాల జనాభాను పెంచడానికి, వాటి ఆవాసాలను సురక్షితం చేయడానికి, జీవవైవిధ్యాన్ని పరిరక్షించడానికి ప్రపంచ సింహాల దినం దోహదపడుతున్నది. మగ సింహాల శరీర బరువు 170 - 230 కేజీలు, ఆడ సింహాలు 180 కేజీల వరకు బరువు ఉంటాయి. ఇవి సమూహాలుగా సంచరిస్తూ తమ ఆహారం కోసం సులభంగా, ఐక్యంగా చేజిక్కించుకోవడానికి వేటలను కొనసాగిస్తాయి. నీటి నిల్వలు కలిగిన ప్రాంతాలకు ఇతర జంతువులు రావడంతో సింహాలు కూడా ఈ పరిసరాల్లోనే జీవనం కొనసాగిస్తాయి. ఎడారి ప్రాంతాల్లో కూడా నివసించగల సింహాలు తమ దాహం తీర్చుకోవడానికి కొన్ని రకాలైన మొక్కలను లేదా తమ ఆహారం మీద మాత్రమే ఆధారపడి కూడా జీవించగలవు. ఆహారం కోసం జింకలు, జీబ్రాలు, లేళ్లు, అడవి పందులు, కుందేళ్ల వంటి జంతువులను వేటాడుతూ ఒకే సారి 40 కేజీల వరకు మాంసాన్ని (తమ బరువులో 4వ వంతు) తినగలుగుతాయి. రాత్రుల్లో కూడా చూడగలిగే సామర్థ్యం ఉండడంతో ఆడ సింహాలు మాత్రమే అధికంగా తమ ఆహారం కోసం రాత్రుల్లో ఉత్తమ నైపుణ్యంతో గంటకు 50 మైళ్ల వేగంతో పరుగుతీస్తూ, 36 అడుగుల వరకు ఎగురుతూ, దుముకుతూ సమర్థవంతంగా వేటను కొనసాగించగలుగుతాయి. ఏడాదిలో ఒకసారి 1 - 6 పిల్లల్ని కనగలిగే ఆడ సింహాలు 108 రోజుల పాటు గర్భధారణ సమయం తీసుకుంటాయి. బలం, ధైర్యం, సమన్యాయం, అధికారం, అభిమానం, వివేకం, ఆధిపత్యం, ఉగ్రత, నాయకత్వం, స్వీయ విశ్వాసం, అహంకారం, గౌరవం వంటి విలువలు సింహాలకు ప్రత్యేకం. సింహం కన్న పులి వేగంగా, తెలివిగా, ప్రమాదకరంగా జీవనం కొనసాగించే అడవికి రాజుగా సింహమే పిలువబడుతున్నది. సింహాలు సమూహాలుగా నివసిస్తూ, వాటిలో ఒకటి నాయకుడిగా వ్యవహరిస్తూ, తమ భూభాగాన్ని రక్షించుకోవడానికి తమ ప్రాణాలను సహితం లెక్కచేయకుండా మొండిగా పోరాడుతాయి. ఆహారం కోసం కాకపోయినా తమ భూభాగాన్ని ఆక్రమించే ప్రయత్నం చేసినప్పుడు కూడా సింహాలు సహించవు. ఇదే తెగువను పులులు ప్రదర్శించని కారణంగా సింహాలను చూసి భయపడి దూరం పోతాయి. తమ కన్న అధిక భారం కలిగిన భారీ జంతువులైన ఏనుగులు, జిరాఫీలు, అడవి దున్నలు, మొసళ్లను సహితం సమూహంగా, సమైక్యంగా వేటాడి చంపగలవు. పెద్ద జూలు, నిర్ణయత్వం, రాజసం, సింహ గర్జన, సామూహిక జీవనమే ప్రధానంగా సింహాలు ప్రత్యేకతను సొంతం చేసుకుంటున్నాయి. పొట్టి కాళ్లు, పదునైన గోళ్లు, పొడవైన శరీరం, పెద్ద తల, పసుపు గోధుమ రంగు బొచ్చు, మెడ భుజాలపై మందమైన జుట్టు కలిగిన సింహాలు మాంసాహార జంతువులుగా ప్రత్యేకతను నిలుపుకుంటున్నాయి. సింహ జాతిలో 7 ఉపజాతులు ఉన్నాయి. కటంగా, కాంగో, ట్రాన్స్‌వాల్, బార్బరీ, న్యూబియన్, ఏసియాటిక్, వెస్ట్ ఆఫ్రికన్ అనబడే 7 ఉపజాతి సింహాలను గుర్తించారు. 2015 - 2022 మధ్య ఇండియాలో 674 వరకు ఏసియటిక్ సింహాలు ఉన్నట్లు అంచనా. ప్రపంచంలోనే ఏసియటిక్ సింహాలు కలిగిన ఏకైక ప్రదేశంగా గుజరాత్‌లోని 'ఘిర్ నేషనల్ ఫారెస్ట్'కు పేరుంది. ఘిర్ ఫారెస్ట్‌లో 2010 వరకు 411 సింహాలు ఉండగా, 2015 వరకు వాటి సంఖ్య 523 వరకు పెరగడం హర్షదాయకం. ఈ పరిస్థితిని గమనించిన కేంద్ర ప్రభుత్వం 'ప్రాజెక్ట్ లయన్' పథకాన్ని ప్రవేశపెడుతూ సింహాల పరిరక్షణకు ప్రయత్నాలు ప్రారంభించడం ముదావహం. 'లయన్‌ఏ2047 : ఏ విజన్ ఫర్ అమృత్‌కాల్' నివేదిక ఆధారంగా గుజరాత్‌లో 'ఘిర్ నేషనల్ పార్క్'తో పాటు 'బర్దా వన్యప్రాణి అభయారణ్యాన్ని' ఏర్పాటు చేసింది. ఘిర్ నేషనల్ పార్క్, ఘిర్ అభయారణ్యాల్లో నివసిస్తున్న ఏసియటిక్ సింహాల్లో గత 2 - 3 సంవత్సరాల్లో మానవ ప్రమేయంతో పాటు వైరస్ వ్యాధులతో 240 వరకు (36 శాతం) సింహాలు చనిపోయి ఉంటాయనే ప్రమాదకర వార్త బయట పడడం విచారకరం. చెట్లను కూడా ఎక్కగలిగే సింహాల మనుగడ నేడు ప్రశ్నార్థకంగా మారుతున్నది. ప్రపంచ సింహాల దినం వేదికగా సింహాల మనుగడ పట్ల సాధారణ ప్రజలకు లోతైన అవగాహన కల్పిస్తూ, వాటి ఆవాసాలను పరిరక్షిస్తూ, అడవులను రక్షించుకుంటూ, అభయారణ్యాలను నెలకొల్పుతూ అడవి రాజులకు గొడుగులు పట్టాలి. సింహ రాజుల జనాభా పెరుగుదల యజ్ఞంలో మనందరం పాలుపంచుకోవాలి.

..........................

# నైపుణ్య యువతే భారత భవిత

నేటి బాలలే రేపటి పౌరులు. నేటి నైపుణ్య యువతే రేపటి భవిత. ప్రపంచంలో సుస్థిరాభివృద్ధి వెలుగులు విరజిమ్మాల్సిన బాధ్యత యువతదే. సృజన, విలక్షణ ఆలోచనలతో కూడిన విజ్ఞాన యువశక్తితో డిజిటల్ యుగపు మానవాళి కృత్రిమ మేధ ఇంధనంగా మరో ప్రపంచాన్ని చూడనున్నది. ప్రస్తుతం నెలకొన్న పేదరికం, ఆర్థిక సామాజిక అసమానతలు, నిరక్షరాస్యత, జనాభా విస్పోటనం, ప్రజారోగ్య సంక్షోభం, ప్రపంచ అశాంతి లాంటి తీవ్ర సమస్యలతో సతమతమవుతున్న ఆధునిక ప్రపంచాన్ని నేటి యువతీయువకులు శాస్త్రసాంకేతిక నైపుణ్యాలను రెక్కలుగా చేసుకొని, సన్మార్గంలో వాయువేగంతో దూసుకుపోతూ సమాజానికి నవ్య ఊపిరులు ఊదడానికి సన్నద్ధం కావాలని ఐరాస భావిస్తున్నది. యువతలో కర్తవ్యాన్ని జాగృత పరిచి, భాద్యతలను అవగాహన పరిచి, రేపటి సుఖమయ జీవితాలకు గొడుగులు పట్టి, ప్రపంచ మానవాళికి కొత్త దారులు చూపుతూ సారథ్యం వహించేలా తయారు చేయడానికి ఐరాస సర్వసభ్య సమావేశం 1999లో తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 12 ఆగష్టు రోజున "అంతర్జాతీయ యువజన దినోత్సవం(ఇంటర్నేషనల్ యూత్ డే)" ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా మారింది.ప్రపంచం నేడు పర్యావరణ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. ప్రతికూల వాతావరణ మార్పులు, అకారణ ఆధిపత్య అవాంఛనీయ కాంక్షలతో భీకర యుద్ధాలు, విపత్తులు, కాలుష్య భూతాలు లాంటి భయానక భవిష్యత్తు హెచ్చరికల నడుమ రేపటి ఆరోగ్య ధరణికి గొడుగులు పట్టడం నేడు తక్షణావసరంగా మారిందని యువత గమనించాలి. పర్యావరణహిత సుస్థిరాభివృద్ధి మార్గంలో నడవవలసిన సమయం ఆసన్నమైందని గమనించిన ఐరాస నేడు "గ్రీన్ డెవలప్‌మెంట్" నినాదం జపిస్తున్నది. ఈ నేపథ్యంలో అంతర్జాత యువజన దినం - 2024 నినాదంగా "సుస్థిరాభివృద్ధి సాధనలో యువత డిజిటల్ మార్గాలు (యూత్ డిజిటల్ పాత్‌వేస్ ఫర్ సస్టేనబుల్ డెవలప్‌మెంట్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. ప్రపంచ శాంతి స్థాపనలో యువత శాంతి కిషోరాలుగా మారి ఉగ్రవాదం, తీవ్రవాదం, యుద్ధ వాతావరణాలను అర్థం చేసుకుంటూ భూమాత చుట్టు శాంతి కపోతాలు స్వేచ్ఛగా ఎగిరే విధంగా వాతావరణం కల్పించడానికి యువత కార్యోన్ముఖులు కావాలని ఐరాస భావిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా 15 నుంచి 24 ఏండ్ల వయసున్న వ్యక్తులను యువతీయువకులుగా యునెస్కో నిర్వచించింది. ప్రపంచ జనాభాలో 16 - 17 శాతం, అనగా దాదాపు 1.4 బిలియన్లు, 86 శాతం యువత అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే ఉన్నది. 15 - 24 ఏండ్ల యువత భారత్‌లో 37.14 కోట్లకు పైగా, అనగా 27.3 శాతం జనాభా ఉన్నది. అధిక యువ జనాభా మన యువభారతం మనకు అమూల్య ఆస్తి అవుతున్నది. అంతర్జాల విప్లవంతో దేశ, ఖండ, ప్రాంత సరిహద్దులు సమసిపోయి, ప్రపంచమే కుగ్రామమై పోయిన నేటి ఆధునిక ఏఐ కాలంలో యువత ప్రపంచాన్ని చుట్టేస్తూ సుస్థిరాభివృద్ధిలో సింహభాగం తీసుకుంటున్నది.

# వైష్ణవి గార్డెన్స్ లో ఎమ్మార్పీఎస్ ముఖ్య ప్రజాప్రతినిధుల సమావేశం

**ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు కొండ్రు ప్రవీణ్**

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు11 శాసనసభ న్యూస్:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ మాదిగ.ఉపకులాల ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు ఎం ఎస్ పి. ఎమ్మార్పీఎస్.విహెచ్పీఎస్.ముఖ్య నాయకుల సమావేశం ఇబ్రహీంపట్నం కేంద్రలో గల వైష్ణవి గార్డెన్లో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి సభధ్యక్షులుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు కొండ్రు ప్రవీణ్ కుమార్ మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బిజెపి పార్టీ క్రమశిక్షణ సంఘం రాష్ట్ర చైర్మన్ బోస్ పల్లి ప్రతాప్ మాట్లాడుతూ 30 ఏళ్ల పోరాటం ఫలించిన సందర్భంగా విజయంతో ఢిల్లీ నుంచి హైదరాబాద్ తిరిగి వస్తున్న మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారికి ఘన స్వాగతం పలికేందుకు లక్షలాదిమంది ప్రజలు తరలి రావాలని పిలుపునివ్వడం జరిగింది. అదేవిధంగా మాదిగ ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న నాయకులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఇబ్రహీంపట్నం తాజా మాజీ ఎంపీపీ పి. కృపేష్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వలనే నేను రెండు పర్యాయాలుగా ఎంపీపీ అయ్యానని గుర్తు చేశారు. కచ్చితంగా మందకృష్ణ మాదిగకు స్వాగతం పలికేందుకు ప్రజాప్రతినిధులు తరలి వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు రావుగాళ్ళ బాబు మాదిగ వి హెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ్మా మాదిగ,కాంగ్రెస్ నాయకులు బోసూపల్లి వీరేష్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య మొండి గౌరెల్లి మాజీ



సర్పంచ్ బండి మీద కృష్ణ మాదిగ,మాజీ బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాచగల రమేష్, కొండ్రు పురుషోత్తం, కొండ్రు ప్రవీణ్ కుమార్ మాదిగ,ఇబ్రహీంపట్నం మండల ఇంచార్జ్ జుట్టు సతీష్ ముత్యాల శివకృష్ణ మండల ఇన్చార్జి సతీష్ యాచారం మండలం ఇంచార్జ్ మూలి మహేష్ మంచాలు మండల ఇన్చార్జి కాళ్ల జంగయ్య ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోడ కృష్ణ. బోడ అబ్బయ్య.జోగు కృష్ణ.యాచారం ఎంఎస్పి బోడ ముత్యాలు. ఎమ్మార్పీఎస్ నాయకులు కంబాలపల్లి సాయిలు.విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు కరెంపొతు శ్రీనివాస్ నాయక్.యాచారం మండల అధ్యక్షులు మహమ్మద్ సలీం. ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు ఆకుల సంజీవ. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**చింతపల్లి, ఆగస్టు 11 శాసనసభ న్యూస్:** చింతపల్లి మండలంలోని వెంకటేశ్వర్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2007-2008 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను నెమర వేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం మహమ్మద్ అన్వర్, రేణుక, అంగిరేకుల రాజు, విద్యార్థులు పోలగోని బాల్ రాజు, శ్రీనివాస్, ప్రదీప్ కుమార్, వెంకటేష్, దేవి, లావణ్య సువర్ణ, రఘు రామాచారి సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక వెబ్ సైట్



**హైదరాబాద్ :** సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక వెబ్‌సైట్ నిర్వహిస్తోంది. 'నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్'లో బాధితులు ఫిర్యాదులు చేయవచ్చు. దేశంలో సైబర్ నేరాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, వర్క్ ఫ్రమ్ హోమ్, యూట్యూబ్ వీడియోలు, కొరియర్ సర్వీసుల పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారు. ఫలితంగా బాధితులు భారీ మొత్తంలో నష్టపోతున్నారు. అయితే సైబర్ మోసానికి గురైతే వెంటనే ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. ఇలా చేస్తే కొద్దో గొప్పో కోల్పోయిన డబ్బును తిరిగి పొందేందుకు అవకాశం ఉంటుంది. ఆన్‌లైన్ స్కామ్‌ల బారిన పడితే దగ్గర్లోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయొచ్చు. లేదంటే సంబంధిత వెబ్‌సైట్‌లో కంప్లైంట్ రిజిస్టర్ చేయవచ్చు. నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్'లో బాధితులు ఎక్కడి నుంచైనా ఫిర్యాదు చేయవచ్చు. ఈ వెబ్‌సైట్ సేవలు 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయి. 1930 హెల్ప్ లైన్ నంబర్‌కి సైతం కాల్ చేసి కంప్లైంట్ ఇవ్వొచ్చు. అయితే ఘటన జరిగిన 24 గంటల్లోపే ఈ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలి. అప్పుడే సదరు ట్రాన్సాక్షన్లను ట్రాక్ చేసేందుకు అధికారులకు వీలుంటుంది. మోసపోయామని తెలిస్తే ఏ మాత్రం సందేహించకుండా వెను వెంటనే రిపోర్ట్ చేయడం మంచిది. వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేసే ప్రాసెస్ చూద్దాం. ముందు వెబ్ బ్రౌజర్ ఓపెన్ చేసి పోర్టల్‌కి వెళ్లాలి. హోమ్ పేజీలోకి వెళ్లి ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఇక్కడ కొన్ని నియమాలు, షరతులను చూపిస్తుంది. వీటిని చదివి యాక్సెప్ట్ చేసి, 'ఖీవజూనీతీబి నీబిష్ట్రవతీ ఇ-ఎవవతీఇ-తీతిఎవ' అనే బటన్‌పై క్లిక్ చేయాలి. తర్వాత ఆప్షన్ సెలెక్ట్ చేసి.. మీ పేరు, ఫోన్ నంబర్, ఈ- మెయిల్ వంటి వివరాలను ఎంటర్ చేయాలి. రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కి ఓటీపీ వస్తుంది. ఈ ఓటీపీ ఎంటర్ చేసి అక్కడున్న క్యాప్చా కోడ్‌ను బాక్సులో ఫిల్ చేసి సబ్మిట్ బటన్ నొక్కాలి. తర్వాతి పేజీలోకి తీసుకెళు _ంది. ఇప్పుడు అసలు ప్రక్రియ మొదలవుతుంది. ఈ పేజీలో ఒక ఫారం కనిపిస్తుంది. మీకు జరిగిన సైబర్ మోసం గురించి ఈ ఫారంలో పేర్కొనాలి. అయితే, ఇందులో 4 సెక్షన్లు ఉంటాయి. సాధారణ సమాచారం, బాధితుల సమాచారం, సైబర్ నేరానికి సంబంధించిన సమాచారం, ప్రివ్యూ సెక్షన్‌లు ఉంటాయి. ప్రతి సెక్షన్‌లో అడిగిన వివరాలను సమర్పిస్తూ ప్రక్రియను పూర్తి చేయాలి. మొదటి 3 సెక్షన్లు పూర్తయ్యాక ప్రివ్యూ సెక్షన్‌లో మళ్లీ ఒకసారి వెరిఫై చేయాలి. అన్ని వివరాలు సరిగ్గానే ఉన్నాయని భావిస్తే సబ్మిట్ బటన్‌పై క్లిక్ చేయాలి. అనంతరం ఘటన ఎలా జరిగిందనే వివరాలు నమోదు చేయాలి. నేరానికి సంబంధించిన స్క్రీన్ షాట్‌లు, ఫైల్స్ వంటి ఆధారాలు, సాక్ష్యాలు ఉంటే వాటిని పొందుపర్చాలి. వివరాలు సేవ్ చేసి నేరగాళ్ల గురించి ఏదైనా సమాచారం తెలిస్తే ఫిల్ చేయాలి. చివరికు ఒకసారి అప్లికేషన్ వెరిఫై చేసుకుని సబ్మిట్ బటన్‌పై క్లిక్ చేస్తే, కన్ఫర్మేషన్ మెసేజ్ వస్తుంది. కంప్లైంట్ ఐడీతో పాటు ఇతర వివరాలతో కూడిన ఇ మెయిల్ వస్తుంది. ఆ తర్వాత అధికారులు దర్యాప్తు ప్రారంభిస్తారు.

# అవినీతికి చిరునామా ఇబ్రహీంపట్నంఆర్టీవో కార్యాలయం..



ఇబ్రహీంపట్నం ఆర్టీవో కార్యాలయం

-ఫైల్‌కు పెన్సిల్‌తో కోడ్..

ప్రతి పనికి ఒక రేటు..

అవినీతికి కేరాఫ్‌గా మారిన రవాణా శాఖ

తుర్కయంజాల్,ఆగస్టు 11(శాసన సభ ):

అక్కడ ముందు దరఖాస్తు చూడరు.. దరఖాస్తు వెనకాల ఉన్న సంఖ్యను చూస్తారు.. కోడ్ భాషలోనే ఆ కార్యాలయంలో మాట్లాడుకుంటారు.ప్రతి ఫైల్‌కు పెన్సిల్‌తో కోడ్ వేస్తారు. ఆ కోడ్ సంఖ్యను బట్టి మనం ఇచ్చే ఫైల్ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. వాళ్ల భాషలో సరియైన కోడ్ ఐతే ఆ పని చకచకా అవుతుంది. కోడ్ తప్పు ఐతే ఎన్ని రోజులు తిరిగినా ఫలితం ఉండదు. ఎవ్వరు చెప్పినా ఆ పనినే పూర్తి కాదు. అది అక్కడ ఆగిపోవాల్సిందే, రవాణా శాఖ కార్యాలయంలో ఒక కోడ్‌కు ఉన్న విలువ మనుషులకు లేదు. అక్కడ అధికారులు, బ్రోకర్లు ముందే ఒక ఒప్పందానికి వస్తారు. వాళ్ల భాషలో వాళ్లు అర్థమయ్యేలా ముందే మాట్లాడుకుంటారు. అక్కడ బ్రోకర్‌ను కలిసి అమ్యామ్యాలు మాట్లాడుకుని కోడ్ వేస్తేనే ఇక్కడ కార్యాలయంలో పని పూర్తవుతోంది.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. నీ కాగితాలన్నీ సక్రమంగా న్న పని జరగదు గాక జరగదు. అవినీతి ఇక్కడ మూడు పువ్వులు, ఆరు కాయలుగా విలసిల్లుతూ సామాన్యుడిని నరనరాన డబ్బులు గుంజుతూ అవినీతి కి కేరాఫ్‌గా మారింది. ఇబ్రహీంపట్నం రవాణా శాఖ కార్యాలయం. ఈ కార్యాలయంలో ప్రతి పనికి ఒక రేటు ఉంటుంది. ఒక్కో పనికి ఒక అధికారిని కలవాల్సి ఉంటుంది, ఎవరైనా అన్ని సరైన ధ్రువపత్రాలతో నేరుగా కార్యాలయానికి వెళ్తే వాళ్లకు చుక్కలు తప్పువు. సాక్షాత్తు ఓ ముఖ్య అధికారే మీ బ్రోకర్ ఎవరు అతని పేరు కోడ్ రూపంలో దరఖాస్తు వెనుకభాగం వైపు రాయమని అడుగుతాడు. ఒకవేళ దరఖాస్తుదారుడు నేరుగా వచ్చామని చెప్తే దరఖాస్తు ఏదో ఒక కారణంతో పక్కకు పోతుంది. కింది స్థాయి ఉద్యోగులను గాడిలో పెట్టాల్సిన అధికారులే అవినీతికి పాల్పడితే సిబ్బంది సరైన మార్గంలో ఎలా నడుస్తారు..? అందుకే జిల్లాలో రవాణ శాఖ కార్యాలయాలు అవినీతికి అడ్డాగా మారిపోయాయి. వాహనదారులు లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్లు, పాత వాహనాలకు నెంబర్లు ఇలా ఏ పనులు చేయించుకోవాలన్నా వారు నేరుగా ఆర్టీఏ కార్యాలయంలోకి వెళితే పనులు కావడం లేదు. డ్రైవింగ్ సరిగ్గా రాకపోయినా, వాహనాలు ఉండి లైసెన్సులు లేకపోయినా దళారుల వద్దకు పోయి వారు చెప్పిన ఫీజులు చెల్లిస్తే పనులు అయిపోతాయి.

### అధికారుల కనుసన్నల్లోనే..

కార్యాలయంలో అవినీతికి అలవాటు పడ్డ రవాణా శాఖ అధికారుల అక్రమ ఆదాయం రోజుకు కొన్ని లక్షల రూపాయలు పైమాటే అని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆఫీస్ పరిసరాల్లోని ఏజెంట్ల ద్వారా పనులు చక్క పెడుతున్న అధికారులు.. వారి స్థాయిని బట్టి వాటాలు పంచుకున్నట్లు సమాచారం. కొన్నేండ్లుగా ఈ లంచాల వ్యవహారం అటెండర్ నుంచి అధికారి వరకు యథేచ్ఛగా



ఆర్టీఏ కార్యాలయం లో ఏజెంట్లు

సాగుతుందనేది బహిరంగ రహస్యమే..! అయినప్పటికీ అధికారుల అక్రమ దందా పై శాఖాపరంగా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఏజెంట్‌ల వ్యవహారం అందరికి తెలిసిందే అనడంలో అతియో శక్తి

### అడిగినంత ఇవ్వాల్సిందే..

రవాణాశాఖలో వాహనదారులకు లైసెన్స్‌లు, వాహనాల రిజిస్ట్రేషన్లు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీ, తదితర కార్యకలాపాల కోసం ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉన్నాయి. కానీ ఏజెంట్ల ద్వారా వెళ్తేనే ఎలాంటి పనైనా వెంటనే పూర్తయ్యే అవకాశం ఉంది. ఇందుకోసం ఏజెంట్ అడిగినంత ముట్టజెప్పాల్సిందే.వీటికితోడు వాహనాల ఫిట్‌నెస్‌లు, పేర్ల మార్పిడి, ఓవర్ లోడ్ వెహికల్స్‌కు ఫైన్ల పేరిట అదనంగా గుంజుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు.

అతని సంతకం లేనిదే ఫైలు ముందు కదలదు. అ అధికారి వివరాలు రేపటి సంచికలో.....

## కుప్పలు తెప్పలుగా నోట్ల కట్టలు


**నిజామాబాద్ :** కుప్పలు తెప్పలుగా నోట్ల కట్టలు.. వాటిని లెక్కించేందుకు యంత్రాలు.. అవి లెక్కించినా ఒక పట్టానా లెక్క అంతు పట్టలేదు. ఆ నగదే అలా ఉందనుకుంటే.. దానికి బంగారం తోడైంది. ఒక్కో నెక్లెస్ ఒక్కో తీరుగా ఉంది. ఆ డిజైన్లు చూస్తుంటే అధికారులకు మతి పోయినంత పనయింది. ఇలా బంగారం, నగదు మొత్తం గా లెక్కిస్తే ఏసీబీ అధికారులకు దాదాపు మూర్ఛ వచ్చినంత పనైంది.. ఉదయం నుంచి మొదలుపెడితే సాయంత్రం పొద్దుపోయేదాకా లెక్కిస్తే గాని ఆ సొమ్ము అంచనా ఎంత అనేది అర్థం కాలేదు. విడతల వారీగా అధికారులు లెక్కించిన తర్వాత.. ఆ సొమ్ము విలువ ఎంతో తేలింది.. ఇంతకీ ఆ సొమ్ము ఏదో మద్యం షాపుల టెండర్ల ద్వారా ప్రభుత్వానికి వచ్చింది కాదు.. విలువైన భూముల అమ్మకం ద్వారా వచ్చింది అంతకన్నా కాదు.. ఇంతకీ ఆ డబ్బు, ఆ బంగారం ఎక్కడ దొరికాయి? ఎందుకు అధికారులు ఆ స్థాయిలో తీవ్రంగా శ్రమించి లెక్క పెట్టారు? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ కథనం.లంచం అనే మహమ్మారి సమాజాన్ని పట్టిపీడిస్తోంది. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ పని చేయాలన్నా లంచం ఇవ్వడం అనేది పరిపాటిగా మారింది. ఠాగూర్ సినిమాలో చిరంజీవి చెప్పినట్టు.. ప్రతి పనికి లంచం అనేది సర్వసాధారణమైపోయింది. ముఖ్యంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, మున్సిపల్ శాఖలో అవినీతి తారాస్థాయికి చేరింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఏసీబీకి విస్తృత అధికారాలు ఇవ్వడంతో ఆ శాఖకు చేతినిండా పని దొరికింది. దీంతో ప్రతిరోజు ఏదో ఒక అధికారిని వారు పట్టుకుం టున్నారు. ఆ పట్టుకుంటున్న సమయంలో భారీగా నగదును స్వాధీనం చేసుకుంటున్నారు. అయితే ఏసీబీ చరిత్రలో తొలిసారిగా భారీగా నగదు చేసుకొని.. అధికారిని అదుపులోకి తీసుకున్నారు. నిజామాబాద్ జిల్లాలో నగర పాలక సంస్థలో అవినీతి తారాస్థాయికి చేరిందని ఏసీబీ అధికారులకు ఇటీవల వరుసగా ఫిర్యాదులందాయి. ఆ ఫిర్యాదుల ఆధారంగా సమాచారాన్ని సేకరించిన ఏసీబీ అధికారులు శుక్రవారం రంగంలోకి దిగారు.

## ఆదిలాబాద్ జిల్లాలో వైరల్ ఫీవర్స్

**అదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లాలో వైరల్ జ్వరాలు వెంటాడుతున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్సీ) నుంచి బోధనాస్పత్రుల దాకా రోజూ వేలాది మంది ఔట్ పేషెంట్లు క్యూకడుతున్నారు. ప్రైవేటు ఆస్పత్రులకు వెళుతున్నవారి సంఖ్య మరింత ఎక్కువగా ఉంటోంది. డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి కేసులూ నమోదవుతున్నాయి.

విష జ్వరాలకు తోడు డెంగ్యూ సైతం విస్తరిస్తోంది. ఇప్పటివరకు నిర్మల్ జిల్లాలో 14 డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి పరీక్షల కోసం వస్తున్న వారిలో దాదాపు వంద మంది జ్వరాలతో బాధపడుతున్నవారు ఉంటున్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు రెండు వేల మందికిపైగా వైరల్ జ్వరాలతో బాధపడుతున్నట్లు వైద్యాధికారులు తెలిపారు.జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ జ్వర పీడితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. వర్షాలు కురవడంతో గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా పట్టణ ప్రాంతాల్లోని స్లమ్ ఏరియాల్లో పారిశుధ్యం లోపించడం, దోమలు విజృంభిస్తుండడంతో ప్రజలు విష జ్వరాల బారినపడుతున్నారు.జ్వర పీడితుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో వైద్యాధికారులు ప్రత్యేక సేవలు అందిస్తున్నారు. జ్వరాలతో బాధపడుతున్న వారికోసం ఓపీ విభాగాన్ని కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. దీనికి తోడుగా డెంగ్యూ జ్వర బాధితులకు ప్రత్యేక సేవలందిం చేందుకు 20 పడకలతో కూడిన స్పెషల్ వార్డును ఏర్పాటు చేశారు.ఇప్పటివరకు ఈ వార్డులో 8 మందికి పైగా డెంగ్యూ బాధితులు ట్రీట్మెంట్ తీసుకోగా, వారిలో నలుగురు డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం మరో నలుగురు చికిత్స పొందుతున్నారు. అలాగే వివిధ పీహెచ్సీల పరిధిలో మరో 6 పాజిటివ్ కేసులు నమోదైనట్లు డీఎం అండ్ హెచ్ అధికారులు చెబుతున్నారు.జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆస్పత్రితో పాటు భైంసా, ఖానాపూర్ ఏరియా ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలన్నీ ప్రతిరోజు జ్వర పీడితులతో కిటకిటలాడుతున్నాయి. జ్వరాలతో బాధపడుతున్న రోగులు ఉదయం 9 గంటల నుంచే ఇక్కడి ఓపీ విభాగాల్లో క్యూ కడుతున్నారు. పట్టణాల్లోని ప్రైవేట్ హాస్పిటళ్లలోనూ జ్వరాలతో బాధపడుతున్న వారి సంఖ్య ఎక్కువగానే ఉంటోంది.ఉమ్మడి ఆదిలాబాద్ లోని నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాలలోని అన్నీ గ్రామాల్లో ఇదే తంతు కొనసాగుతోంది. దగ్గు, జలుబు, ఫ్లూ, విషజ్వరాలు, డెంగీ ఫీవర్ లు తదితర అంటూ వ్యాధులతో ఆసుపత్రులు కిటకిటలాడుతూన్నాయి.విస్తారంగా వర్షాలు కురవడంతో వర్షపు నీటి నిల్వలు దోమలకు ఆవాసలుగా మారాయి. పరిసరాల పరిశుభ్రత లేకుండా పోవడంతో వ్యాధులు ప్రబలుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. పారిశుధ్య అవగాహనా కార్యక్రమలు చేపడుతున్నప్పటికి లాభం లేకుండాపోతోంది. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికి సుమారు 60 కేసులు నమోదు అయ్యాయి.రోగులు ప్రభుత్వ ఆసుపత్రులు కంటే ప్రైవేటు ఆసుపత్రులను ఎక్కువగా ఆశ్రయిస్తున్నట్లు తెలుస్తోంది. గత నెలరోజులుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా నిర్మల్, మంచిర్యాల, కొమురం భీమ్ ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాలో సుమారు 10వేల మంది రోగులు వైద్య పరీక్షలు చేసుకున్నారని ఆసుపత్రి రికార్డులు చెబుతున్నాయి

# పాచి నోటితో నీరు తాగడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు!



ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటానికి ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆహారంతో పాటు పుష్కలంగా నీరు త్రాగడం చాలా ముఖ్యం. ఇది శరీరాన్ని తేమగా ఉంచుతుంది. అనేక ఇతర తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఉదయం నిద్రలేచిన తర్వాత గోరువెచ్చని నీరు తాగడం వల్ల ఆరోగ్యానికి రెట్టింపు మేలు జరుగుతుంది. అందుకని ప్రతి ఒక్కరూ ఉదయం నిద్ర లేవగానే నీరు తాగడం అలవాటు చేసుకోవాలి. దీనివల్ల గ్యాస్, అసిడిటీ, చర్మవ్యాధులు, మలబద్ధకం, నీరసం, బీపీ, మధుమేహం వంటి వ్యాధులు తగ్గుతాయి. ఇటువంటి పరిస్థితిలో ఉదయం పూట నీటిని తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుందాం. ఉదయం పూట వాటర్ తాగడం వల్ల బరువు తగ్గడంతోపాటు శరీరంలో మెటబాలిక్ రేట్ పెరుగుతుంది. ఇది క్యాలరీలను కరిగించడంలో సహాయపడుతుంది. అంతే కాదు ఇది వ్యక్తి ఆకలిని కూడా అదుపులో ఉంచుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. మీరు పళ్ళు తోమకుండా ఉదయం నీరు త్రాగితే ఊబకాయం సమస్యను కూడా నివారించవచ్చు.ఉదయాన్నే పాచి నోటితో నీరు తాగడం ద్వారా హై బీపీ, బ్లడ్ షుగర్ అదుపులో ఉంచుకోవచ్చు. దీని కోసం ఉదయం నిద్రలేచిన తర్వాత ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని తాగడం మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఉదయాన్నే పళ్ళు తోముకోకుండా నీరు త్రాగడం వల్ల జీర్ణవ్యవస్థ పటిష్టంగా ఉంటుంది. ఎసిడిటీ, మలబద్ధకం, గ్యాస్‌ను తొలగించి ఆరోగ్యకరమైన జీర్ణక్రియను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఉదయం పళ్ల తోముకునే ముందు నీళ్లు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇటువంటి పరిస్థితిలో సీజనల్ ఇన్ఫెక్షన్ల కారణంగా జలుబు, దగ్గుతో బాధపడేవారు తప్పనిసరిగా ఉదయం పూట పాచి నోటితో నీటిని తీసుకోవాలి. ఉదయం నిద్ర లేవగానే నీళ్లు తాగడం వల్ల నోటి దుర్వాసన సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. అటువంటి పరిస్థితిలో మీరు ఈ సమస్యతో బాధపడుతున్నట్లయితే దానిని అధిగమించడానికి ఉదయం పళ్ళు తోముకునే ముందు నీరు త్రాగాలి.

## ఎలా పడుకుంటే ఆరోగ్యానికి మంచిది?



నిద్ర అనేది మన దైనందిన జీవితంలో ఒక ముఖ్యమైన భాగం. మనం నిద్రించే స్థానం మన ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపుతుంది. వేర్వేరు స్లీపింగ్ పొజిషన్‌లకు వాటి స్వంత ప్రయోజనాలు, అప్రయోజనాలు ఉన్నాయి. ఈ రోజు మనం ఎడమ వైపు, కుడి వైపు, వెనుక భాగంలో నిద్రించడం వల్ల కలిగే లాభాలు, నష్టాల గురించి తెలుసుకుందాం. ఎడమవైపు పడుకోవడం వల్ల గురుత్వాకర్షణ శక్తి ద్వారా ఆహారాన్ని జీర్ణాశయంలోకి తరలించేలా చేస్తుంది. జర్నల్ ఆఫ్ క్లినికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ ప్రకారం.. ఎడమవైపు పడుకోవడం వల్ల యాసిడ్ రిఫ్లక్స్ సమస్య తగ్గుతుంది. అలాగే ఎడమవైపు పడుకోవడం వల్ల గాలి మార్గాలు తెరిచి ఉంటాయి. ఇది గురక, నిద్ర భంగం సమస్యను తగ్గిస్తుంది. ఎడమవైపు ఎక్కువ సేపు పడుకోవడం వల్ల ఎడమ భుజంలో నొప్పి వస్తుంది. జీర్ణక్రియ, యాసిడ్ రిఫ్లక్స్ లేదా గురకతో బాధపడేవారు ఎడమ వైపున పడుకోవాలి. ముఖ్యంగా హార్ట్ ఫెయిల్యూర్‌తో బాధపడే వారికి కుడి వైపున నిద్రపోవడం వల్ల గుండెపై ఒత్తిడి తగ్గుతుంది. కుడి వైపున పడుకోవడం వల్ల యాసిడ్ రిఫ్లక్స్ పెరుగుతుంది. ఎందుకంటే ఈ విధంగా నిద్రపోవడం వల్ల కడుపు ఆమ్లం తిరిగి ఆహార పైపులోకి ప్రవహిస్తుంది. సుదీర్ఘ నిద్రలో కుడి భుజంలో నొప్పి సంభవించవచ్చు. గుండె సమస్యలు ఉన్నవారు లేదా ఎడమ వైపున పడుకోవడం అసౌకర్యంగా భావించే వారు ఈ విధంగా నిద్రించవచ్చు. వెనుకవైపు పడుకోవడం వల్ల కీళ్లపై ఒత్తిడి తగ్గుతుంది. ఈ స్థానం ముఖం దిండుకు వ్యతిరేకంగా నొక్కడానికి అనుమతించదు. ఇది ముడతలు, చర్మం చికాకు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వెన్నెముకను సరైన స్థితిలో ఉంచడం వల్ల వెన్ను మరియు మెడ నొప్పి ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

## మహిళలకే కాదు పురుషుల్లో కూడా రొమ్ము క్యాన్సర్..!



ప్రతి సంవత్సరం చాలా మందికి రొమ్ము క్యాన్సర్ వస్తుంది. తాజాగా ప్రముఖ నటి హీనా ఖాన్ కూడా ఈ వ్యాధితో బాధపడుతోంది.స్త్రీలలో రొమ్ము క్యాన్సర్ గురించి మీరు వినే ఉంటారు. కానీ పురుషులకు కూడా బ్రెస్ట్ క్యాన్సర్ వస్తుందని మీరు ఎప్పుడైనా విన్నారా? అవును.. పురుషులకు కూడా రొమ్ము క్యాన్సర్ వస్తుంది. భారతదేశంలో ఇంకా ఈ వ్యాధికి సంబంధించిన కేసు ఏదీ కనుగొనబడనప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా 1 శాతం మంది పురుషులు రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియాలో ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం.. భారతదేశంలో ప్రతి సంవత్సరం సుమారు రూ. 2 లక్షల మంది మహిళలు రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్నారని వైద్యులు చెబుతున్నారు. బ్రెస్ట్ బయాప్సీ పరీక్షల ద్వారా ఈ వ్యాధిని గుర్తిస్తున్నట్లు తెలుస్తోంది. భారతదేశంలో 40 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న చాలా మంది మహిళలు రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. ఈ వ్యాధి ఎక్కువగా అనారోగ్యకరమైన ఆహారం, పొగాకు, ఆల్కహాల్ తీసుకునే స్త్రీలలో వస్తుంది. రొమ్ము క్యాన్సర్‌లో మీ రొమ్ముల పరిమాణం అకస్మాత్తుగా పెరుగుతుంది. చనుమొనల రంగు కూడా మారుతుంది. ఇది కాకుండా చంకలో వాపు కూడా బ్రెస్ట్ క్యాన్సర్ సంకేతం. పురుషులకు కూడా బ్రెస్ట్ క్యాన్సర్ వస్తుందని వైద్యులు వివరిస్తున్నారు. ఇది ఎక్కువగా 40- 70 సంవత్సరాల మధ్య వయస్సు గల పురుషులలో సంభవిస్తుంది. ఇప్పటి వరకు భారతదేశంలో ఈ వ్యాధికి సంబంధించిన కేసులేవీ కనుగొనబడలేదు. అయితే విదేశాలలో చాలా మంది పురుషులు ఈ వ్యాధితో బాధపడుతున్నారని తెలుస్తోంది. ప్రతి సంవత్సరం 2,800 మంది పురుషులు రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్నారని ఓ నివేదిక పేర్కొంది. పురుషుల్లో ఛాతీలో ఎక్కువ మాంసం ఉండకపోవడం వల్ల రొమ్ము క్యాన్సర్ పురుషుల్లో త్వరగా వ్యాపిస్తుంది. ఇటువంటి పరిస్థితిలో ప్రారంభ దశలో క్యాన్సర్‌ను గుర్తించడం చాలా ముఖ్యం.

## అన్నం పప్పే అని తక్కువగా చూస్తున్నారా?



భారతదేశంలో చాలామంది ఇష్టంగా తినే ఆహార పదార్థాలలో అన్నం పప్పు ముందు వరసలో ఉంటుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎన్నిసార్లు తిన్నా కూడా మళ్లీ మళ్లీ తినాలనిపించే వంటకం పప్పు అన్నం. ఈ రెండింటి కాంబినేషన్ వేరే లెవెల్ అని చెప్పవచ్చు. కానీ చాలామంది అన్నం పప్పు కాంబినేషన్ను పదే పదే తినడానికి అంతగా ఇష్టపడరు. ఎప్పుడు తినే అన్నం పప్పే కదా దాంట్లో కొత్తగా ఏముంది అని కొట్టి పడేస్తూ ఉంటారు. కానీ వీటి వల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని చెబుతున్నారు వైద్యులు. మరి అన్నం పప్పు వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం..రాత్రిపూట అన్నం, పప్పు తినడం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందట. ఎందుకంటే ఇది చాలా సులువుగా జీర్ణం అవుతుంది. దీనిలో ఉండే పోషకాలను కూడా పొందవచ్చు. రాత్రిపూట తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారాన్ని తింటే అజీర్తి వంటి జీర్ణ సమస్యలు కూడా ఉండవని చెబుతున్నారు.పప్పు చారును అన్నంలో కలుపుకుని తింటే రాత్రిళ్లు హాయిగా నిద్రపడుతుందని చెబుతున్నారు. దీన్ని తినడం వల్ల మీరు నిద్రకోసం కష్టపడాల్సిన అవసరం లేదట. ఇది మీరు చాలా త్వరగా నిద్రలోకి జారుకునేలా చేస్తుంట. దీంతో మీరు పొద్దున్నే ఎనర్జిటిక్ గా మేల్కొంటారు. రోజంతా రీఫ్రెష్ గా ఉంటారని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అన్నం, పప్పు తినడం వల్ల మీ కడుపు ఎక్కువ సేపు నిండుగా ఉంటుంది. దీనివల్ల మీరు అతిగా తినలేరు. వీటివల్ల మీరు బరువు పెరిగే అవకాశం అసలే ఉండదని చెబుతున్నారు. అలాగే బరువు కూడా సులువుగా తగ్గుతారట. బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఫుడ్ అనే చెప్పాలి. ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉండే ఈ తేలికపాటి భోజనం చేయడం వల్ల మీ జీర్ణక్రియ మెరుగుపడుతుందని చెబుతున్నారు. పప్పు అన్నాన్ని కలిపి తినడం వల్ల ఎముకలు బలంగా ఉంటాయి. ఎముకల సమస్యలు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుందని చెబుతున్నారు వైద్యులు. అలాగే ఈ తేలికపాటి భోజనంలో ప్రోటీన్లు, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇవి దంతాలను, ఎముకలను బలోపేతం చేస్తాయి. మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. అన్నం, పప్పును కలుపుకుని తింటే కండరాలు బలోపేతం అవుతాయని నిపుణులు చెబుతున్నారు.


## ఉప్పు కలిపిన నీళ్ళతో స్నానం చేస్తే బోలెడు లాభాలు!



ఆరోగ్యానికి ఆహారం ఎంత ముఖ్యమో.. శారీరక శుభ్రత కోసం స్నానం తప్పనిసరి. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం స్నానం చేయడం వల్ల మానసిక ఉత్తేజం కలుగుతుంది. అయితే, స్నానం చేసే నీటిలో ఉప్పువేసుకుని చేస్తే ఏమవుతుందో తెలుసా..? అదేంటి.. అందరూ స్నానానికి మంచినీటి వాడుతుంటారు కదా.. ఉప్పు నీరేంటి అనే సందేహం కలుగొచ్చు..ఉప్పునీటితో స్నానం చేస్తే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఉప్పు కేవలం వంటల్లో రుచి కోసమే కాకుండా, స్నానం చేసే నీటిలో కాస్తంత ఉప్పు వేసుకున్నట్టయితే అనేక అనారోగ్య సమస్యలు దూరమవుతాయని సూచిస్తున్నారు. ఉప్పునీటి స్నానంఉప్పులో చాలా ఔషధ గుణాలు ఉంటాయి. వంటల్లో ఎక్కువగా వాడే ఉప్పును ప్రస్తుతం స్నానం చేయడటానికి కూడా వాడుతున్నారు. ఈ ఉప్పునీటి స్నానం చేస్తే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఉప్పు నీటితో స్నానం చేస్తే చర్మంపై మచ్చలు తొలగిపోతాయి. ఉప్పు నీటితో స్నానం చేస్తే ఉప్పులో ఉండే ఖనిజాలు చర్మాన్ని చైతన్యవంతంగా మారుస్తాయి. అలాగే చర్మానికి కావాల్సిన పోషకాలను అందిస్తాయి. యవ్వనంఉప్పు నీటి స్నానం రెగ్యులర్‌గా చేయడం వల్ల ముఖంపై ముడతలు తగ్గించుకోవచ్చు. దీంతోపాటు చర్మం మరింత మృదువుగా అందంగా మారి మీరు యవ్వనంగా కనిపిస్తారు. కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉప్పు కలిపిన నీటితో సున్నితంగా శరీరాన్ని మర్దనా చేసుకుంటే రక్తప్రసరణ తీరు మెరుగవుతుంది. ఆర్థరైటిస్ఉప్పునీటి స్నానం చేయడం వల్ల ఆర్థరైటిస్ వంటి సమస్యలను తగ్గించుకోవచ్చు. కీళ్ల నొప్పులు తగ్గుతాయి. మానసిక ఆరోగ్యంఉప్పునీటి స్నానం రోజూ చేస్తే మన భౌతిక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగవుతుంది. ఈ స్నానం చేసిన తరువాత ప్రశాంతత పొందవచ్చు. ఎసిడిటీఉప్పు నీటి స్నానం చేయడం వల్ల ఎసిడిటీ సమస్య తగ్గుతుంది. ఉప్పులో ఉండే లవణాలు ఆమ్లత్వం తగ్గించడానికి సహాయపడతాయి.

# బిజినెస్

## రూ. 5 వేలతో పెట్టుబడి.. నెలకు 2 లక్షలకుపైగా ఆదాయం!



స్తుత కాలంలో ప్రతి ఫ్యామిలీకి బైక్ తప్పనిసరిగా మారిపోయింది. ఎక్కడికి వెళ్లాలన్నా కూడా ద్విచక్రవాహనం లేకుండా వెళ్లలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో ఆటోమోటివ్ పరిశ్రమలో మీరు వ్యాపారాన్ని ప్రారంభించాలని ఆసక్తి ఉంటే సెకండ్ హ్యాండ్ టూ వీలర్ వ్యాపారాన్ని ప్రారంభించడం బెస్ట్ అని చెప్పవచ్చు. ఇటీవల కాలంలో ఉపయోగించిన మోటార్‌సైకిళ్లను కొనుగోలు చేయడం, అమ్మకాలు చేయడం కూడా భారీగా పెరిగింది. అయితే ఇవి కొత్త వాటితో పోల్చితే దాదాపు సగం ధరకు లభిస్తున్న క్రమంలో అనేక మంది వీటివైపు మొగ్గుచూపుతున్నారు. అయితే ఈ వ్యాపారం ప్రారంభించాలంటే మీకు బైక్‌లను రిపేర్ చేయడం వంటి పరిజ్ఞానం ఉంటే మీకు మరింత లాభం ఉంటుంది. ఈ వ్యాపారాన్ని మార్కెటింగ్ చేయడం ద్వారా లాభాలను మరింత పెంచుకోవచ్చు.

### వేగంగా అభివృద్ధి

భారతదేశంలో సెకండ్ హ్యాండ్ బైక్ వ్యాపారం ప్రతి ఏటా పుంజుకుంటుంది. ప్రస్తుతం మీడియం రేంజ్ బైక్ ధర రూ.50 నుంచి 60 వేల నుంచి మొదలవుతుంది. గత కొన్ని సంవత్సరాలుగా సెకండ్ హ్యాండ్ బైక్ వ్యాపారం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ వ్యాపారానికి ఉన్న డిమాండ్ చూసి బడా కంపెనీలు కూడా ఈ రంగంలోకి వస్తున్నాయి. భారత్‌లో ద్విచక్ర వాహనాల విక్రయాల్లో జపాన్‌కు చెందిన హోండా మొదటి స్థానంలో ఉంది. ఘజియాబాద్‌లో తన మొదటి సెకండ్ హ్యాండ్ బైక్ షోరూమ్‌ను ప్రారంభించడం ద్వారా ఈ రంగంలోకి ప్రవేశించింది.

### ఎంత లాభం

మీరు ఈ వ్యాపారాన్ని పెద్ద నగరం లేదా చిన్న పట్టణంలో(%ంఝశ్రీశ్రీ ఎఱఎ%) కూడా ప్రారంభించవచ్చు. సెకండ్ హ్యాండ్ బైక్‌లకు ప్రతిచోటా డిమాండ్ ఉంటుంది. ప్రస్తుతం చిన్న పట్టణాలు, గ్రామాలలో కూడా దీని డిమాండ్ పెరుగుతోంది. 5 నుంచి 10 వేల రూపాయలతో దీన్ని ప్రారంభించవచ్చు. మీకు ఎక్కువ స్థలం, డబ్బు లేకపోతే, మొదట్లో ఓ సెకండ్ హ్యాండ్ బైక్ కొని అమ్మండి. బైక్ అమ్మిన తర్వాత మీరు మరొక బైక్‌ను కొనుగోలు చేయకుండా ఆ బైక్ తీసుకున్న వ్యక్తితో బైక్ అమ్మిన తర్వాత డబ్బులు చెల్లిస్తానని ఒప్పందం చేసుకోవచ్చు.

### రెండు విధాలుగా

ఆ విధంగా మీరు బైక్‌లను ఒక్కొక్కటిగా తీసుకుని మీరు అమ్మాలనుకున్న చిన్న స్థలంలో వాటిని పెట్టుకుని వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు. ఉదాహరణకు మీరు నెలకు 20 బెక్స్ అమ్మినా కూడా ఒక్కో దానిపై రూ.10 వేల లాభం వేసుకుంటే రెండు లక్షల రూపాయలు సంపాదించవచ్చు. ఇంకా ఎక్కువ బైక్స్ అమ్మితే లాభం ఎక్కువ వస్తుంది. ఆ క్రమంలో మీరు బైక్ అమ్మిన వ్యక్తి, కొనుగోలు చేసిన వ్యక్తి నుంచి కమిషన్ తీసుకునే అవకాశం ఉంటుంది. దీని మార్కెటింగ్ కోసం మీరు సోషల్ మీడియా లేదా ఇతర వెబ్ సైట్ల సహాయం కూడా తీసుకోవచ్చు.

# హిండెన్ మరో బాంబ్

**సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి బచ్‌పై సంచలన ఆరోపణలు**

**అదానీ గ్రూప్ షెల్ కంపెనీల్లో రహస్య వాటాలు**

**భర్తతో కలిసి పెట్టుబడులు పెట్టారంటూ డాక్యుమెంట్ విడుదల**

స్వలాభంతోనే అదానీ కేసు పక్కదారి పట్టించారని విమర్శలు

న్యూఢిల్లీ, ఆగస్టు 10: అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ శనివారం మరో బాంబు పేల్చింది. 'సమ్ థింగ్ బిగ్ సూన్ ఇండియా' అని ఎక్స్‌లో పేర్కొన్న గంటల వ్యవధిలోనే సంచలన ఆరోపణలు చేసింది. ఏకంగా భారత స్టాక్ మార్కెట్ల నియంత్రణ మండలి సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి బచ్ లక్ష్యంగా ప్రధాన ఆరోపణలు గుప్పించింది మరి. గతంలో తాము బయటపెట్టిన అదానీ గ్రూప్ కుంభకోణానికి కొనసాగింపుగా.. గౌతమ్ అదానీకి చెందిన విదేశీ డొల్ల కంపెనీల్లో ఆమెకు, ఆమె భర్తకు వాటాలున్నట్టు పేర్కొన్నది. అందుకే అదానీపై పూర్తి విశ్వాసాన్ని ప్రదర్శించడానికి పూరీ ఆశ్చర్యకర రీతిలో ఆసక్తి కనబర్చారని కూడా చెప్పింది. నిజానికి నియంత్రణ పరమైన నిర్ణయాలు కంపెనీకి అనుకూలంగా తీసుకుంటారని తాము ముందే గుర్తించినట్టు తెలిపింది. ప్రస్తుతం పురి, ఆమె భర్త ధవల్ బచ్‌కు బెర్ముడా, మారిషస్‌ల్లోని ఫండ్లలో రహస్య వాటాలున్నట్టు హిండెన్‌బర్గ్ ఆరోపిస్తున్నది. జూన్ 5, 2015లో సింగపూర్‌లో ఐపీఈ ప్లస్ ఫండ్ కోసం అక్కడి బ్యాంకులో ఖాతాను తెరిచారని ఓ విజిల్ బ్లోయర్ డాక్యుమెంట్‌లో పేర్కొంది. గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీ నిర్వహిస్తున్న సంస్థల నుంచి 10 మిలియన్ డాలర్ల నిధులు మళ్లింపు జరిగిందనీ ఆరోపిస్తున్నది. ఈ నిధులు సెబీ చైర్‌పర్సన్ సింగపూర్ ఖాతాలోకి బదిలీ అయ్యాయని అంటుండటం గమనార్హం.




### మళ్లీ అదానీపైనే..

గత ఏడాది జనవరిలో అదానీ గ్రూప్‌పై సంచలన ఆరోపణలు చేసిన హిండెన్‌బర్గ్.. 18 నెలల తర్వాత మళ్లీ అదే గ్రూప్ లక్ష్యంగా మరో బాంబు పేల్చింది. అదానీ గ్రూపు కంపెనీ ఆర్థిక వ్యవహారాల్లో అక్రమాలు జరుగుతున్నాయంటూ నాడు చేసిన ఆరోపణలతో అదానీ కంపెనీల షేర్లు ఒక్కసారిగా కుప్పకూలిన విషయం తెలిసిందే. దీనిపై దర్యాప్తు చేపట్టిన మార్కెట్ రెగ్యులేటర్ సెబీ.. హిండెన్ బర్గ్ నివేదికను తప్పుబట్టడంతోపాటు దేశీయ మార్కెట్లను అస్థిర పరచడానికి జరిగిన ప్రయత్నంగా కొట్టిపారేసింది. హిండెన్‌బర్గ్.. తమ నివేదికను కొన్ని కంపెనీలతో పంచుకొని తద్వారా వచ్చిన లాభాల్లో వాటాలు తీసుకున్నదని ఆరోపించింది. అంతేగాక నిబంధనల ఉల్లంఘనల కింద 2 నెలల క్రితం నోటీసులనూ జారీ చేసింది. అయితే వీటిని హిండెన్‌బర్గ్ తేలిగ్గానే తీసుకున్నది.

# అరబిందో ఫార్మా లాభంలో 61% వృద్ధి

ప్రముఖ జువెలర్ జోయాలుక్కాస్.. హైదరాబాద్, కొండాపూర్‌లోని షోరూమ్‌లో 'డైమండ్ జువెలరీ షో' ను ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో జోయాలుక్కాస్ గ్రూప్ రీజినల్ మేనేజర్ ఆంటో థామస్, కొండాపూర్ బ్రాంచ్ ఇన్‌చార్జ్ అభిజిత్ సహా పలువురు కస్టమర్లు పాల్గొన్నారు.




### క్యూ1లో రూ.919 కోట్లుగా నమోదు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): అరబిందో ఫార్మా.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికం (క్యూ1)లో ప్రోత్సాహకర ఫలితాలను ప్రకటించింది. అన్ని మార్కెట్లలో అమ్మకాలు గణనీయంగా పెరగటంతో ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి గాను కంపెనీ కన్సాలిడేటెడ్ నికర లాభం 61.1 శాతం వృద్ధి చెంది రూ.919 కోట్లుగా నమోదైంది. గత ఏడాది ఇదే కాలంలో లాభం రూ.571 కోట్లుగా ఉంది. త్రైమాసిక సమీక్షా కాలంలో కార్యకలాపాల ఆదాయం కూడా 10.5 శాతం వృద్ధితో రూ.6,851 కోట్ల నుంచి రూ.7,567 కోట్లకు చేరుకుంది. జూన్ త్రైమాసికంలో కంపెనీకి చెందిన అన్ని వ్యాపార విభాగాలు మంచి పనితీరును కనబరచటం ఎంతగానో కలిసివచ్చిందని అరబిందో ఫార్మా వైస్ చైర్మన్, ఎండీ కే నిత్యానంద రెడ్డి తెలిపారు. జూన్ త్రైమాసిక ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉండటంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశిత వృద్ధి లక్ష్యాలను అందుకోవచ్చని విశ్వసిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# స్పోర్ట్స్

# ఒలింపిక్స్‌లో చైనాకు షాక్..

# ఆఖరి పతకం అమెరికాదే

పారిస్ ఒలింపిక్స్ పోటీలకు మరికాసేపట్లో తెరపడనుంది. 17 రోజులుగా ప్రపంచాన్ని అలరించిన ఈ విశ్వ క్రీడా సంబురం మరికాసేపట్లో అట్టహాసంగా ముగియనుంది. ఈ మెగా ఈవెంట్‌లో ఆఖరి పతకాన్ని అమెరికా ఒడిసిపట్టింది. ఆదివారం జరిగిన మహిళల బాస్కెట్‌బాల్ పోటీలో ఆతిథ్య ఫ్రాన్స్‌ను ఓడించి స్వర్ణం తన్నుకుపోయింది. దాంతో, పతకాల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న చైనా కు అమెరికా గట్టి షాకిచ్చింది. యూఎస్‌ఏ 40 గోల్డ్ మెడల్స్‌తో చైనాతో సంయుక్తంగా టాప్‌లో నిలిచింది. విశ్వ క్రీడల్లో 20 పసిడి పతకాలు కొల్లగొట్టిన జపాన్ మూడో స్థానంలో కొనసాగుతోంది. టోక్యోతో పోల్చితే ఈసారి ఆరు పతకాలకే పరిమితమైన భారత్ 71వ ర్యాంక్‌తో సరిపెట్టుకుంది.

గత నెల జూలై 26న మొదలైన విశ్వ క్రీడా సంబురం ఆదివారం అట్టహాసంగా ముగియనుంది. ఈ క్రీడల్లో చైనా, అమెరికాలు పోటాపోటీగా పతకాలు కొల్లగొట్టాయి. అయితే.. ఆఖరి రోజున అమెరికా 40 స్వర్ణాలతో చైనాతో సరిసమానంగా నిలిచింది. జపాన్, ఆస్ట్రేలియా, ఆతిథ్య ఫ్రాన్స్‌లు వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాలు దక్కించుకున్నాయి. ఇక టాప్ 10లో ఏ దేశాలు ఉన్నాయో చూద్దాం.. 1. అమెరికా (126 పతకాలు) %-% 40 స్వర్ణాలు %-% 44 రజతాలు %-% 42 కాంస్యాలు.

2. చైనా (91 పతకాలు) %-% 40 స్వర్ణాలు %-% 27 రజతాలు %-% 24 కాంస్యాలు.

3 %-% జపాన్ %-% (45 పతకాలు) %-% 20 స్వర్ణాలు %-% 12 రజతాలు %-% 13 కాంస్యాలు.




4. ఆస్ట్రేలియా %-% (53 పతకాలు) %-% 18 స్వర్ణాలు %-% 19 రజతాలు %-% 16 కాంస్యాలు.

5. ఫ్రాన్స్ %-% (64 పతకాలు) %-% 16 స్వర్ణాలు %-% 26 రజతాలు %-% 22 కాంస్యాలు.

6. నెదర్లాండ్స్ (34 పతకాలు) %-% 15 స్వర్ణాలు -7 రజతాలు %-% 12 కాంస్యాలు.

7. గ్రేట్ బ్రిటన్ (65 పతకాలు) %-% 14 స్వర్ణాలు %-% 22 రజతాలు %-% 29 కాంస్యాలు.

8. రిపబ్లిక్ ఆఫ్ కొరియా (32 పతకాలు) %-% 13 స్వర్ణాలు %-% 9 రజతాలు %-% 10 కాంస్యాలు.


9. ఇటలీ (40 పతకాలు) %-% 12 స్వర్ణాలు %-% 13 రజతాలు %-% 15 కాంస్యాలు.

10. జర్మనీ (33 పతకాలు) %-% 12 స్వర్ణాలు %-% 13 రజతాలు %-% 8 కాంస్యాలు.

71. భారత్ (6 పతకాలు) %-% 0 స్వర్ణాలు %-% 1 సిల్వర్ %-% 5 కాంస్యాలు.

## అమెరికా జిమ్నాస్ట్ పతకం వెనక్కి.. వినేశ్‌కు నిరాశ తప్పదా..?

లపారిస్ ఒలింపిక్స్‌లో భారత రెజ్లర్ వినేశ్ ఫోగాట్ అర్బిట్రేషన్ కోర్టు తీర్పుపై భారీ ఆశలు పెట్టుకుంది. రజతం కోసం అప్పీల్ చేసిన వినేశ్ కేసు తీర్పును సీఏఎస్ ఆగస్టు 13కు వాయిదా వేయడంతో ఏమవుతుందోనని అందరిలో ఉత్కంఠ. ఈ సమయంలోనే ఆదివారం విశ్వ క్రీడల్లో ఆసక్తికర పరిణామం జరిగింది. జిమ్నాస్టిక్స్‌లో కాంస్యం నెగ్గిన అమెరికా అమ్మాయి జోర్డన్ చిలెస్ (%జీశీతీఖుఅ జష్ట్రఱశ్రీవం%)కి ఆదివారం అర్బిట్రేషన్ కోర్టు షాకిచ్చింది. ఆమె గెలుపొందిన పతకాన్ని వెనక్కి ఇచ్చేయాలని



తీర్పును వెలువరించింది. దాంతో, వినేశ్‌కు సిల్వర్ మెడల్ రావడంపై సందేహాలు మొదలయ్యాయి. %ఏం జరిగిందంటే..? మహిళల జిమ్నాస్ట్ పోటీల్లో జొర్డాన్ కాంస్యం దక్కించుకుంది. మొదట అంతర్జాతీయ జిమ్నాస్ట్ సమాఖ్య జోర్డాన్ స్కోర్‌ను సవరించింది. ఐదో స్థానంలో ఉన్న ఆమెను మూడో స్థానంలోకి తీసుకొచ్చి కాంస్యం కట్టబెట్టింది. అయితే.. ఈ నిర్ణయాన్ని రొమేనియా జట్టు అర్బిట్రేషన్ కోర్టులో సవాల్ చేసింది. అప్పీల్ చేసేందుకు ఆఖరి నిమిషం ఉందనగా అమెరికా జట్టు నాలుగు సెకన్లు ఆలస్యంగా పిటిషన్ వేసిందని కోర్టుకు విన్నవించింది.

## 'వన్డేల్లో సెంచరీ కొట్టినా వేటు'.. శాంసన్ ఏమన్నాడంటే..?

భారత క్రికెటర్లలో సంజూ శాంసన్‌కు ప్రతిభలో కొదువ లేదు. కానీ, విధి అతడితో ఆట




ఆడకుంటున్నట్టుంది. ఎందుకంటే..? ఇప్పటికే జట్టులో పాతుకుపోవాల్సిన అతడు అడపాదడపా టీమిండియా జెర్సీ వేసుకుంటున్నాడు. అందుకనే కాబోలు శాంసన్ ప్రస్తావన వచ్చినప్పుడల్లా దురదృష్టానికి కేరాఫ్ అని ఎవరైనా చెప్పేస్తారు. టీ20ల్లో దంచికొట్టే సంజూ వన్డేల్లో మాత్రం అవకాశాల్ని అందిపుచ్చుకోలేకపోతున్నాడు. శ్రీలంక పర్యటనతో రాక రాక వచ్చిన అవకాశాన్ని సైతం అందుకోలేక విమర్శలయ్యాడు. వరుసగా మొదటి రెండు వన్డేల్లో సున్నా చుట్టేసి జట్టుతో పాటు కొత్త కోచ్ గౌతం గంభీర్‌ను సైతం తీవ్రంగా నిరాశపరిచాడు. దాంతో, మళ్లీ వన్డే అవకాశం కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి తెచ్చుకున్నాడు. ఇదే విషయంపై ఈ పవర్ హిట్టర్ ఏమన్నాడంటే..? లంక పర్యటన తర్వాత స్వదేశం వచ్చిన శాంసన్ ఈమధ్యే కేరళ క్రికెట్ లీగ్‌ప్రారంభోత్సవంలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా వన్డేల్లో సెంచరీ కొట్టిన తర్వాత కూడా మిమ్మల్ని ఎందుకు పక్కనపెట్టారు? అనే ప్రశ్న అడిగారు. అందుకు సంజూ నవ్వుతూ ఏం చెప్పాడంటే.. 'నన్ను సెలెక్టర్లు ఎప్పుడు ఎంపిక చేసినా వెళ్లి ఆడుతాను. అంతే. అంతిమంగా ఆరోజు మా జట్టు బాగా ఆడిందా? లేదా? అనేది నాకు ముఖ్యం. ఇక నేను అన్ని విషయాల్ని పాజిటివ్‌గానే చూస్తాను. నాకు సాధ్యమైనంత మేర పోరాడుతాను' అని శాంసన్ తెలిపాడు. ఐపీఎల్‌లో రెచ్చిపోయి ఆడే శాంసన్ వన్డేల్లో మాత్రం ఒక్క శతకం మినహా స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. ఇప్పటివరకూ 16 వన్డేల్లో 510 పరుగులు సాధించాడు. వన్డే వరల్డ్ కప్ తర్వాత దక్షిణాఫ్రికా పర్యటనలో సంజూ కీలక ఇన్నింగ్స్ ఆడాడ. సెంచరీతో చెలరేగాడు. దాంతో, టీమిండియా 78 పరుగులతో గెలుపొంది 2-1తో సిరీస్ కైవసం చేసుకుంది. దాంతో, ఈ కేరళ క్రికెటర్‌కు జట్టులో చోటు ఖాయమని అనుకున్నారంతా. కానీ, సెలెక్టర్లకు ఇంకా అతడిపై నమ్మకం కుదిరినట్టు లేదు. అందకనే కాబోలు తాజాగా శ్రీలంక సిరీస్‌కు రిషభ్ పంత్, కేఎల్ రాహుల్‌లను ఎంపిక చేశారు. దాంతో, సంజూ బ్యాకప్‌గా లంకకు వెళ్లినట్టు అయింది. అయితే.. తొలి రెండు వన్డేల్లో కోచ్ గంభీర్ శాంసన్‌కు చాన్స్ ఇచ్చాడు. కానీ, మనోడు రెండు మ్యాచుల్లో డకౌట్ అయి తీవ్రంగా నిరాశపరిచాడు.

## ఎన్టీఆర్ గ్రేస్, స్టైల్ మామూలుగా లేవు..

# పూనకాలు పక్కా

ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న 'దేవర' చిత్రం చిత్రీకరణ చివరి దశలో ఉంది. తాజాగా ఈ సినిమా షూట్‌కు సంబంధించి సినిమాటోగ్రాఫర్ ఆసక్తికర అప్‌డేట్ ఇచ్చారు. సెట్‌లో దిగిన ఫొటో షేర్ చేసిన ఆయన .. "ఈ చిత్రంలోని ఓపెనింగ్ సాంగ్ షూట్ చేస్తున్నాం. అద్భుతమైన విజువల్స్.. అనిరుధ్ మ్యూజిక్‌తో ఇది చాలా చక్కగా సిద్ధమవుతోంది. డ్యాన్స్‌లో ఎన్టీఆర్ గ్రేస్, స్టైల్ మామూలుగా లేవు. ఫాన్స్‌కు పూనకాలు పక్కా" అని పేర్కొన్నారు. ఈ పాటకు ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ గణేశ్ ఆచార్య కొరియోగ్రఫీ చేస్తున్నారని ఆయన అన్నారు. రత్నవేలు పోస్ట్‌తో అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. సినిమా కోసం వెయిటింగ్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. ౦౦౦'జనతా గ్యారేజ్' సక్సెస్ తర్వాత హీరో ఎన్టీఆర్– డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రమిది. జాన్వీ కపూర్ ఈ మూవీతోనే టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నారు. రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. దేవర' పార్ట్ 1 సెప్టెంబర్ 27న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే షూటింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. విస్మరణకు గురైన ఓ తీర ప్రాంతం నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇటీవల ఈ సినిమా నుంచి రెండో సాంగ్ విడుదలైంది. 'చుట్టమల్లే' అంటూ సాగే ఈ పాటలో ఎన్టీఆర్ – జాన్వీకపూర్‌పై చిత్రీకరించారు. ఈ ఈ పాటకు యూట్యూబ్‌లో దాదాపు 45 మిలియన్ల వ్యూస్ సొంతం చేసుకుంది.






# 'మట్కా' వరుణ్‌తేజ్.. ఇదెక్కడి క్లాస్ రా మామ

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటిస్తోన్న పాన్–ఇండియన్ మూవీ 'మట్కా' 'పలాస' ఫేమ్ కరుణ కుమార్ దర్శకత్వంలో ఎంటర్‌టైన్‌మెంట్స్, వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ పై రజనీ తాళ్లూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మాణంలో హైబడ్జెట్, టాప్ టెక్నికల్ వేల్యూస్‌తో తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన లుక్స్ అదిరిపోమే రెస్పాన్స్ తెచ్చుకుని మూవీపై అంచనాలను మరింతగా పెంచాయి. ఈక్రమంలో సినిమా నుంచి హీరో లుక్‌ను విడుదల చేశారు. తాజాగా రిలీజ్ చేసిన వరుణ్ తేజ్ ఓల్డ్ గెటప్ లుక్ అరాచకం అనేలా ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తోంది. వరుణ్ నుంచి ఇది ఉహించలేదన్నట్లుగా సినీ లవర్స్ షాకవుతున్నారు. అయితే ఈ చిత్రంలో వరుణ్ తేజ్ మూడు, నాలుగు విభిన్న పాత్రల్లో కనిపించనున్నట్లు సమాచారం. కాగా మూవీలో వరుణ్ తేజ్ సరసన నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి కథానాయికలుగా నటిస్తుండగా నవీన్ చంద్ర పి రవి శంకర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవలే హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీ (%=ఖీజ%)లో సినిమాలో చాలా కీలకమైన సన్నివేశాలు, హై–ఆక్టేన్ యాక్షన్ సీన్స్, రెట్రో థీమ్ సాంగ్స్‌ను చిత్రీకరించారు. కలర్‌ఫుల్ పబ్ సెట్‌లో బాలీవుడ్ నటి నోరా ఫతేహీ తో జానీ మాస్టర్ సారథ్యంలో ఓ పాటను తెరకెక్కించారు. గతంలో యావత్ దేశాన్ని కదిలించిన ఒక యదార్థ సంఘటన ఆధారంగా ఈ సినిమా ఉండనున్నట్లు తెలుస్తుండగా వరుణ్ తేజ్ 4 పాత్ర చాలా ఛాలెంజింగ్ ఉంటుందని సమాచారం. త్వరలో మరిన్ని ఆసక్తికరమైన అప్‌డేట్స్ ఇస్తామని మేకర్స్ చెబుతున్నారు. కాగా ఈ సినిమాను తెలుగుతో పాటు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో పాన్ ఇండియాగా విడుదల చేయనుండడం విశేషం



# పవన్ కల్యాణ్ బ్యాక్ టు సెట్స్

టాలీవుడ్ యాక్టర్, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎంగా అభివృద్ధి పనులపై ఫోకస్ పెట్టారని తెలిసిందే. అభిమానులు మాత్రం సినిమాల అప్‌డేట్స్ కోసం ఎదురుచూస్తున్నారు. సెప్టెంబర్ 2న పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు ట్రీట్ ఇవ్వనున్నాడన్న ఇప్పటికే ఓ వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. సుజిత్ దర్శకత్వంలో నటిస్తోన్న ఓజీ మేకింగ్ వీడియోను రిలీజ్ చేయబోతున్నారని వార్తలు తెరపైకి వచ్చాయి. కాగా ఇప్పుడు పవన్ కల్యాణ్ ఓజీ షూట్‌లో జాయిన్ టైం గురించి మరో అప్‌డేట్ ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. లేటెస్ట్ టాక్ ప్రకారం పవన్ కల్యాణ్ తన పుట్టినరోజు తర్వాత ఓజీ చిత్రీకరణను పూర్తి చేసేందుకు తన కాల్షీట్లు కేటాయించనున్నాడన్న వార్త ఒకటి అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే సెప్టెంబర్ 3 నుంచే పవన్ కల్యాణ్ ఓజీ సెట్స్‌లో జాయిన్ కాబోతున్నాడట. దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదే నిజమైతే అభిమానులకు పండగే అని చెప్పాలి. మరోవైపు పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న హరిహరవీరమల్లు, ఉస్తాద్ భగత్ సింగ్ కొత్త పోస్టర్లను కూడా బర్త్ డే సందర్భంగా విడుదల చేసే ప్లాన్ చేస్తున్నట్టు ఇన్ సైడ్ టాక్. కాగా పవన్ కల్యాణ్‌కు గ్రాండ్ సక్సెస్ అందించిన ల్యాండ్ మార్క్ మూవీ గబ్బర్ సింగ్ 4%ఖ% వెర్షన్‌ను కూడా రీరిలీజ్ చేయబోతున్నారట. ఇదిలా ఉంటే మేకర్స్ ఇప్పటికే షేర్ చేసిన ఉస్తాద్‌భగత్ సింగ్ గ్లింప్స్‌తోపాటు ఓజీ వీడియోలు గూస్‌బంప్స్ తెప్పిస్తూ అభిమానులు ఆశించే అన్ని ఎలిమెంట్స్ ఉండబోతున్నట్టు క్లారిటీ ఇచ్చేశాయి. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న హరిహరవీరమల్లు టీజర్ కూడా సినిమాపై అంచనాలు పెంచేస్తోంది.

# నయా లుక్‌లో మహేశ్ బాబు

తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి ఎస్ఎస్ఎంబీ 29 (%ూావీదీ% 29). టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు ఎస్ఎస్ రాజమౌళి కాంబోలో గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్టుగా రాబోతున్న ఈ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇప్పటికే ఈ సినిమా కోసం మేకోవర్ మార్చేశాడని తెలిసిందే. లాంగ్ హెయిర్‌తో స్టైలిష్‌గా కనిపించబోతున్నట్టు నెట్టింట హల్ చల్ చేస్తున్న లుక్స్ చెప్పకనే చెబుతున్నాయి. తాజాగా జైపూర్ ఎయిర్‌పోర్టులో గుబురు గడ్డం, పోనీ టెయిల్‌తో కనిపించి ఔరా అనిపిస్తున్నుడు. ఎస్ఎస్ఎంబీ 29 ఎలా ఉండబోతుందో ఈ ఒక్క లుక్‌తో హింట్ ఇచ్చేస్తున్నాడంటూ అభిమానులు, మూవీ లవర్స్ తెగ చర్చించుకుంటున్నారు. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా ఇంటర్నేషనల్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. కాగా ఈ మూవీలో మహేశ్ బాబు పాత్ర డైలాగ్ డెలివరీ మాండలికం, పదాల ఉచ్చరణ వంటి అంశాలను పాపులర్ నటడుఉ నాజర్ దగ్గరుండి చూసుకోబోతున్నారట. ఇక హాలీవుడ్ స్టార్‌తో వివిధ భాషలకు చెందిన నటీనటులు ఎస్ఎస్ఎంబీ 29లో కనిపించబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రాన్ని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని జక్కన్న టీం ప్లాన్ చేస్తుంది.

